జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 137 | హైదరాబాద్, జులై 31 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## బీసీ ముఖ్యమంత్రే లక్ష్యంగా...

# బహుజన ఏకీకరణ...



- రెండు కులాలకే పదవులా.. ఇకముందు బహుజనులదే భవిష్యత్తు...
- పూరిగుడిసెలు లేని రాష్ట్రం కావాలి...
- ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటైన పార్టీ సన్నాహక కమిటీలు...
- పార్స్ రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు...

విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అన్ని కులాలకు సమన్యాయం,పాలనకు దూరంగా ఉన్న కులాలకు ప్రాతినిధ్యం బీసీని ముఖ్యమంత్రిని చేయడం మా ఆశయం అని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు తెలిపారు. విజయవాడ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . స్వతంత్ర భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు కేవలం రెండు కులాలకు చెందిన ప్రతినిధులు మాత్రమే ముఖ్యమంత్రి పదవులు అధిరోహించి పాలిస్తున్నారని దీంతో రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.దీనికి తోడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజానీకం ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతూ దినదిన గండంగా జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,ఓసి కులాలతో పాటు ఆయా ఉపకులాలు సైతం సుమారు 200 పైగా ఉన్నాయని వీరందరికీ చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యం గా పార్స్ ముందుకు సాగుతుందని అన్నారు.పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఈ ఏడాది అక్టోబర్ నెలలో ఒక కొత్త పార్టీని ఆవిర్భవిస్తుందని పార్టీకి రాష్ట్ర ప్రజానీకం యావత్తు మద్దతు ఇవ్వాలని కోరారు. కేవలం రెండు కులాల వారికే ముఖ్యమంత్రి పదవులు కాకుండా బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధిని ముఖ్యమంత్రిని చేయాలనే ఆశయంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ముందుకు సాగుతుందన్నారు. ఆశయ సాధనలో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పార్టీ సన్నాహక కమిటీలను అభ్యర్థులను నియమించడం జరిగిందన్నారు. ఇటీవల విజయవాడ కేంద్రంగా సుమారు 100 కులాల ప్రతినిధులు నాయకులతో ప్రత్యేక సదస్సు నిర్వహించి జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు సమన్వయం చేసేలా సీట్లు కేటాయించాలని పరిపాలనలో ప్రతినిధులుగా వారందరినీ భాగస్వాములు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

(మిగతా 2లో..)

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో త్వరలో...

# రాజకీయ పార్టీ ఆవిర్భావం

ప్రజలారా మద్దతు ఇవ్వండి... బీసీ అభ్యర్థిని సీఎం చేద్దాం..

పార్స్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం...

(వివరాలు 6లో..)

# నష్టం వెయ్యి కోట్ల పైనే..

## దెబ్బతిన్న రోడ్లు, నీట మునిగిన పంట పొలాలు




ఉమ్మడి కరీంనగర్, : గత నాలుగు రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఇద్దరు మృత్యువాత పడగా, 100 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల కుండపోత వర్షానికి 15 చెరువులకు గండ్లు పడ్డాయి. వరద ఉధృతికి సుమారు 42 కల్వర్టులు కొట్టుకుపోయాయి. 50 వరకు పంచాయతీరాజ్ రోడ్డులు కోతకు గురయ్యాయి. సుమారు వెయ్యి ఎకరాలకు పైగా పంట పొలాల్లో ఇసుక మేట వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ ఆరంభంలో నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ఉమ్మడి జల్లా వ్యాప్తంగా వెయ్యి కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాల ద్వారా తెలుస్తోంది.కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆర్ అండ్ బీ రోడ్లు 33 మార్గాల్లో దెబ్బతిన్నాయి. నష్టం అంచనా 3 కోట్ల రూపాయలు ఉంటుందని గుర్తించారు. పంచాయతీరాజ్‌కు సంబంధించిన 125 రోడ్లు దెబ్బతిన్నాయి. కరీంనగర్ జిల్లాలో వంద ఎకరాల్లో ఇసుక మేటలు వేసింది.జగిత్యాల జిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం పంచాయతీరాజ్ రోడ్లకు సంబంధించి 68 మార్గాల్లో దెబ్బతినగా మరమ్మతులకోసం 3.60 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనావేశారు. నీటిపారుదలకు సంబంధించి 25 చోట్ల వంతెనలు దెబ్బతిన్నాయి. 94 ఇళ్లు పాక్షికంగా, ఒక ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు.పెద్దపల్లి జిల్లాలో సుమారు 3 వేల మంది రైతులకు సంబంధించి వరి 5వేల ఎకరాల్లో, 410 మంది రైతులకు సంబంధించి పత్తి 850 ఎకరాల్లో దెబ్బతిన్నది. జిల్లాలో 27 రోడ్లు దెబ్బతిన్నాయి. దీనికి తోడు మానేరు నదిలో చాలా వరకు కరెంట్ మోటార్లు కొట్టుకుపోయాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించి 41 రోడ్లు దెబ్బతిన్నాయి. పది వేల ఎకరాల వరకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలో తేలింది. పదివేల ఎకరాల్లో వరి, 1900 ఎకరాల్లో పత్తిపంట దెబ్బతిన్నది. ఇసుక మేటలతో నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# శాంతిస్తున్న గోదావరి వరద..

## మూడో ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ



భద్రాద్రి కొత్తగూడెం, : గోదావరి ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాలు, జలాశయాల నుంచి భారీగా నీటిని విడుదల చేయడంతో భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపంతో ప్రవహించింది. గత వారం రోజులుగా పెరుగుతూ తగ్గుతూ వస్తున్న గోదావరి నీటిమట్టం గత నాలుగు రోజులుగా భారీగా వరద నీరు చేరి భద్రాచలం వద్ద వరద పోటెత్తింది. గోదావరి వరద ఉగ్రరూపంతో ప్రవహించడంతో గోదావరి పరివాహక ప్రాంతంలోని ఏడు మండలాల్లోని వందలాది గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయి. శనివారం రాత్రి 11 గంటలకు 56.10 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం అర్ధరాత్రి 1గంట వరకు నిలకడగా ఉంది.రాత్రి 2గంటలకు 50 అడుగులకు చేరిన నీటి మట్టం తగ్గుతూ వస్తోంది. ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు 52.60 అడుగులకు తగ్గడంతో భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ఆదివారం సాయంత్రం 7 గంటలకు 50.40 అడుగులకు నీటిమట్టం చేరింది. గోదావరి తీరంలోని ఏడు మండలాలు, కిన్నెరసాని, ముర్రేడువాగు పరివాహక ప్రాంతంలోని మరో నాలుగు మండలాలతో కలిపి 11 మండలాలు వరద ముంపునకు గురయ్యాయి. వరద ముంపునకు గురైన 11 మండలాల బాధితుల కోసం 41 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాలకు 4,121 కుటుంబాలకు చెందిన 13వేల 56 మందిని తరలించారు.గోదావరి వరద పూర్తి స్థాయిలో తగ్గకపోవడంతో వరద బాధిత కుటుంబాలు పునరావాస కేంద్రాలలోనే తలదాచుకుంటున్నాయి. పునరావాస కేంద్రాలలోని వరద బాధితులను మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వీ. హనుమంతరావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యలు పరామర్శించి.. వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతగా లేకపోవడంతో ఈ విషయాన్ని జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. భోజనంలో సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వీరయ్య వరద బాధిత కుటుంబాలకు పునరావాస కేంద్రంలో భోజనం వడ్డించారు.



## మణిపూర్ సమస్యకు శాంతియుత పరిష్కారం చూపాలి: యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్




సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి : మణిపూర్ సమస్యకు ప్రభుత్వం శాంతియుత పరిష్కారం చూపి శాంతి నెలకొనేలా చూడాలని సంగారెడ్డి యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్ అధ్యక్షుడు రూబెన్ రెడ్డి కోరారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐ బి అతిథి గృహం నుండి కొత్త బస్టాండ్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా మీదుగా స్థానిక సి యస్ ఐ చర్చ్ వరకు యూ సి యఫ్ ఆధ్వర్యంలో మణిపూర్ లో జరిగిన సంఘటనలను నిరసిస్తూ క్రైస్తవ సంఘాలు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూ సి యఫ్ అధ్యక్షుడు రూబెన్ రెడ్డి మాట్లాడుతూ... మతం అనేది మానవత్వానికి మనుగడ లాంటిదని, మనుషులంతా ఒక్కటేనని గుర్తించాలన్నారు. అందుకు గాను ఈ శాంతి ర్యాలీని చేపట్టామని తెలిపారు. అనంతరం శాంతి సామరస్యం కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో యూ సి యఫ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మధు, కార్యదర్శి సునీల్, జాయింట్ సెక్రటరీ అంజయ్య, ట్రెజరర్ అబ్రహం, సంఘ కాపరులు, సంఘనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోను సూద్ పుట్టిన రోజు వేడుకలు



బోనకల్ , జులై 30 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గార్ల పాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు అందరూ కలిసి బోనకల్ మండలంలో గల వృద్ధాశ్రమంలో ఆదివారం సినీ నటుడు సోను సూద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోను సూద్ వీరాభిమాని గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎంతో మంది అభాగ్యులకు ,అనార్తులను ఆదుకున్నారు. ఎంతో మంది పేద పిల్లల విద్యకు సోను సూద్ సహాయం చేస్తున్నారని ఆయన దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని, ఆయన చేసిన సేవలకు ఆయనకు అభిమానిగా మారి గార్ల పాడు గ్రామంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయన విగ్రహాన్ని నిర్మించి కుటుంబ సభ్యుల తో ఆయనను ఆరాధిస్తున్నామని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సోను సూద్ వీరాభిమాని గుర్రం వెంకటేశ్వర్లు మరియమ్మ , ఆయన కుమారులు వేణు,విష్ణు మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ , రామాపురం ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు,ముక్కపాటి వీరయ్య,ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి గంధం పుల్లయ్య, బహుజన సమాజ్ పార్టీ ఐటీ సెల్ నాయకులు కనకపుడి కల్యాణ్,ఇరుగు నవీన్,బలంతపు నాగరాజు,జనసేన నాయకులు గంధం ఆనంద్,కె.దీవాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య



సైదాపూర్ ప్రజాపాలన జూలై 30 : సైదాపూర్ మండలంలోని పేర్కపల్లి గ్రామ ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ తండ్రి వెంకటయ్య ఇటీవల అనారోగ్య కారణంగా వలన మృతి చెందగా మరియు ఇదే గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోళ్ళ తిరుమల తండ్రి బోల రాజయ్య ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా వారి కుమారుడు తిరుమల్ ను మరియు కుటుంబ సభ్యులను ఆదివారం రోజున భారత రాష్ట్ర సమితి మండల శాఖ అధ్యక్షులు సోమారపు రాజయ్య పరామర్శించి మృతి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపినారు వెంకటయ్య మరియు రాజయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి కుమారులను మృతి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సానుభూతి తెలుపుతూ ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల అశోక్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ నాయకులు నాయకులు కానీగంటి బుచ్చయ్య పోతరాజు బద్రి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఏకీకరణ...

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలోనూ ఏడు కులాలతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో కమిటీలు వలంటీర్లను నియమించామన్నారు రానున్న కొద్ది రోజుల్లో నూతన పార్టీని ప్రకటించి బీసీ అభ్యర్థిని సీఎం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని కులాలకు ఆయా ఉప కులాలకు చెందిన ప్రతినిధులతో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించామన్నారు. బహుజన రాజ్యాధికారం దిశగా జాతులన్నింటిని ఐక్యం చేస్తున్నామని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మహాత్మ జ్యోతిరావు పూలే కలలు గన్న రాజ్యాధికారం దిశగా పార్స్ ఏకగ్రీవ తీర్మానాలు చేశామన్నారు.గడిచిన మూడు సంవత్సరాలుగా రాజ్యాధికారం ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు ఇప్పటికే సుమారు ఐదు లక్షల 50 వేల మంది మద్దతుదారులతో పార్స్ అభివృద్ధి బాట రాష్ట్రంలో వేసిందని తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ పూరిగుడిసెలలో నివసించే నిరుపేదలు అభాగ్యులు ఉన్నారని ఇదేనా స్వతంత్ర ఫలాలు అని ప్రశ్నించారు. చివరకు మణిపూర్ లో జరిగిన ఘటనలకు సైతం బిజెపికి మద్దతిస్తున్న రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తమ అభిమతాన్ని మరోసారి వెల్లడించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పార్టీలను రానున్న కాలంలో ప్రజలు పూర్తిగా తిరస్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో పాలకుల విధానాలతో ఎస్సీల్లో ఉన్న ప్రధాన మాల మాదిగ కులాలను చిత్రహింసలకు గురిచేసి వారి చావులకు కారణమైన ప్రతినిధులు నేడు రాజ్యమేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి పట్ల ఆయా సామాజిక వర్గాల ప్రజలు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు,స్టీల్ ప్లాంట్ తెస్తాం, రైల్వే జోన్ తేస్తాం, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయని దుస్థితిలో ఉందని విమర్శించారు ఈ పాలకులు అభివృద్ధి చేసి ఉంటే రాష్ట్రంలో ఇప్పటికీ ఎందుకు పూరి గుడిసెలలో నిరుపేదలు ఉన్నారో ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ క్రిస్టియన్ ముస్లిం మైనార్టీ లతోపాటు ఓసి సామాజిక వర్గాల్లో ఉన్న బహుజనులు సైతం కలుపుకొని రాజ్యాధికారాన్ని సాధిస్తామని తెలిపారు రాష్ట్రం బాగుండాలని కోరుకునే వారంతా పార్స్ ప్రకటిస్తున్న కొత్త పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో పార్టీలు పెరుగుతున్నాయే తప్ప ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మా పార్టీకి కొన్ని ఆశయాలు ఉన్నాయని ప్రతి సామాజిక వర్గానికి వారేంతో వారికి అంతే వాటా కావాలని కోరుతున్నామన్నారు. మత స్వేచ్ఛ ఉండాలని రెండు వేరువేరు కులాలకు చెందిన వ్యక్తులు వివాహం జరిగితే వారు ఏ కులానికి చెందినవారు నేటికీ తెలియని దుస్థితిలో ఉన్నారని వీరందరినీ సమత కులం గా గుర్తించి వారందరికీ చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు 50% రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు చేయడం జరుగుతుందన్నారు. రిజర్వేషన్లు కాదు రిప్రజంటేషన్స్ కావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ పార్టీకి పొత్తు లేకుండా మద్దతు ఇవ్వకుండా 175 సీట్ల లో స్వతంత్రంగా పోటీ చేసి సత్తా చూపిస్తామంటూ సవాలు విసిరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న ఆంధ్రా ని పేదరాష్టంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పోటీ చేసేందుకు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులను సైతం గుర్తించామని వారంతా ఆయా ప్రాంతాల్లో స్థానికంగా విధులు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. పార్స్ నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ .....రాష్ట్రంలో ఏ ఒక్క కులం ప్రాతిపదికన ఏర్పడిన రాజకీయ పార్టీ దేశ చరిత్రలో అధికారంలో వచ్చిన దాఖలాలు లేవన్నారు . ఈ క్రమంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించి ప్రజలందరికీ సామాజిక వర్గాల వారీగా న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. 2024 లో అన్ని నియోజకవర్గాలలో పోటీ చేస్తామని తప్పకుండా విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన కులాలు తప్ప మిగిలిన అన్ని కులాలు బీసీ అభ్యర్థిని సీఎంగా కావాలని కోరుతూ ముక్తకంఠంగా ప్రకటిస్తున్నామని తెలిపారు. పూలే అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా బహుజన రాజ్యాధికారం దిశగా పార్స్ అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రంలో ప్రభంజనాన్ని రాష్ట్రంలో సృష్టించబోతుందని ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రంలో చాలా సామాజిక వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందే అవకాశం రాలేదని అన్ని కులాలకు ప్రాతినిధ్యం పార్స్ లక్ష్యమని, బీసీని సీఎం చేయాలనే మా నినాదం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ప్రతినిధులు వివరించారు . ఈ కార్యక్రమానికి పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ అధ్యక్షత వహించగా, పార్స్ రాష్ట్ర అధికార ప్రతినిధులు, స్టేట్ కోఆర్డినేటర్లు కె విజయ, కె.చంద్రశేఖర్ ,కె.వరప్రసాదరావు , ఎస్ కే అస్లాం, సి మహేశ్వరి,కుసుమ భోగరాజు ,కె.రవికుమార్, డాక్టర్ స్వామి, టీ ప్రతాప్ కుమార్ గురజాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి బుచ్చేశ్వరరావుకు టిడిపి ఇన్చార్జి కొండయ్య పరామర్శ



చీరాల, జూలై 30, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ పరిధిలోని, చీరాల మండలం, దేవాంగపురిలో, మాతృ వియోగం పొందిన తెదేపా నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావును, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజక వర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య పరామర్శించారు. బుచ్చేశ్వరరావు మాతృమూర్తి భవాని మృతి పట్ల, సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భవాని పార్ధివ దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. చీరాల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య తో పాటు, తెదేపా రాష్ట్ర కార్య దర్శి నాతాని ఉమామహేశ్వరరావు , షేక్ యాసిన్, యువనేత యం.అమర్నాధ్, శివయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యావంతునికి పట్టభద్రుల సంఘ ఘన సన్మానం





వేటపాలెం, జూలై 30, ప్రజాపాలన : వేటపాలెంలోని అతి సామాన్య కుటుంబం నుండి, అత్యున్నత విద్యావంతుడిగా ఎదిగిన, విద్యార్థి సయ్యద్ అసిఫ్ సి.ఏ.విద్యలో పట్టా పొందిన సందర్భంగా, వారికి జీవీకేసీ ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. 2018లో ఇంటర్మీడియట్ లో, జిల్లా స్థాయిలో మొదటిర్యాంక్ సాధించిన అసిఫ్ లో ఉన్న పట్టుదల, లక్ష్యం గుర్తించిన తండ్రి భాషా, తన పేదరికం బిడ్డకు తెలియకుండా చేసిన కృషికి తగ్గట్టుగా, అసిఫ్ కూడా అంతే పట్టుదలగా కష్టపడి చదివి, ఛార్టర్డ్ అకౌంటెంట్ విద్యలో పట్టా పొందాడన్నారు. ఛార్టర్డ్ అకౌంటెంట్ విద్యాభ్యాసాన్ని 5సంవత్సరాల కాలపరిమితిలో సాధించటం ఎంతో సంతోషమని, సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ, కృషి, పట్టుదల ఉంటే లక్ష్యం చేరుట సులభం, అందుకు అసిఫ్ ఆదర్శం అని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సంఘ సభ్యులు, ఐటీడీఏ – శ్రీశైలం ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్, షేక్ కమృద్దిన్ మాట్లాడుతూ, అసిఫ్ వేటపాలెంలోని ప్రతి విద్యార్థికి, ఒక స్ఫూర్తి దాయకుడని, తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రఖ్యా తులు తెచ్చాడన్నారు. ఆశ్రమ నిర్వాహకులు రాఘవేంద్రస్వామి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన జిహ్వనే లక్ష్యంగా మలుచుకొని, ఉన్నత శిఖ రాలకు చేరుకోవాలన్నారు. అదేవిధంగా కన్న తల్లి తండ్రులకు, పుట్టిన గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి సేవలు అందిస్తూ, అందరికి ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. కోశాధికారి సజ్జా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, సంఘం ద్వారా సన్మానం పొందిన అసిఫ్, ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకం కావాలన్నారు.సంఘ అధ్యక్షులు, సభ్యులు చిరంజీవి అసిఫ్‌కు పూలమాల వేసి,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత అసిఫ్ మాట్లాడుతూ, నాకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సత్కారం, నేను చేసిన కృషి కంటే కూడా, వారు ఇచ్చిన గౌరవం, నా తల్లి దండ్రులకు దక్కినట్లుగా భావిస్తూ, నా జీవితంలో వేటపాలెంకు సేవలు అందిస్తూ వుంటానని, అదే విధంగా చదువు కొనే రోజుల్లో పట్టభద్రుల సంఘం విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలకు, సహకారం అందిస్తుంటానన్నారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, కోశాధికారి సజ్జా శ్రీధర్‌రావు, సంఘం సహాయ కార్యదర్శి చుండూరు నాగాంజనేయులు, ఆశ్రమ నిర్వాహకులు రాఘవేంద్రస్వామి, సభ్యులు షేక్ కమృద్దీన్, నాగరాజ్, ప్రత్తి శరత్ బాబు, చుండూరు మురళీ కృష్ణ, రావి మస్తాన్ రెడ్డి, గుడుమూటీ శేఖర్‌బాబు, గ్రామ పేశిమం కరీం, షేక్ అనిఫ్, షేక్ షఫీ, పూల శ్రీనివాసరావు, చోడెం శ్రీనివాసరావు, సేవా శ్రమం సేవక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నిండు కుండల్లా సాగర్ ప్రాజెక్టులు

నిజామాబాద్, జూలై 30:తెలంగాణలో భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీ వరద వస్తుండటంతో శ్రీరాంసాగర్ 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇక గోదావరిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండుకుండల్లా మారిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు... గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇందులో భాగంగా... నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తారు. సుమారు 2,22,216 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో డ్యాం అధికారులు ముందుజాగ్రత్తగా 26 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 90 టీఎంసీలు( 1091 అడుగులు నీటిమట్టం) కాగా.. ప్రస్తుతం 75 వేల టీఎంసీల ( 1087.7 అడుగుల నీటిమట్టం) నీరు ఉంది. ప్రాజెక్టులోకి వరద మరిత పెరిగే అవకాశం ఉంది.మరోవైపు నిజాంసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. నాలుగు గేట్లు ఎత్తి నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. 26,800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1403 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 14.568 టీఎంసీల నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. పరివాహక ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.లోయర్ మానేరు జలాశయానికి భారీగా వరద చేరింది. ఎల్ఎండీ పూర్తి స్థాయి నీటిమట్టం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 16 టీఎంసీల నీరు ఉంది.రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వరద బాధిత ప్రాంతాలలో ముమ్మరంగా సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు భారీ వర్షాలు, వరదల జిల్లాల్లో చేపట్టిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత చర్యలపై సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఖమ్మం పట్టణానికి వెంటనే ఒక ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని, బూరుగుంపాడు కు హెలీకాప్టర్ ను వెంటనే పంపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ఆదేశాల మేరకు వెంటనే ఈ బృందాలను పంపిస్తున్నామని తెలియచేసారు. వరద పీడిత ప్రాంతాలలతోపాటు ప్రయాణికులు చిక్కుకున్న రైల్వే స్టేషన్లు, బస్టాండులు, రహదారులలోనూ సహాయ కార్యక్రమాలను చేపట్టాలని స్పష్టంచేశారు. జిల్లాలకు అవసరమైన బ్లాంకెట్లు, దుప్పట్లు, అదనపు మందులను పంపించడం జరుగుతుందని తెలిపారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్లు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సమష్టిగా కృషి చేశారని అభినందించారు. అదేమాదిరిగా రానున్న రోజుల్లో కూడా జిల్లాలో అన్ని శాఖల అధికారులతో టీమ్ వర్క్ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్.పి.లు జిల్లా కేంద్రంలో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల వల్ల చేపట్టాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై, ప్రధానంగా జలపాతాలు, మత్తడి పోసే చెరువుల వైపు వెళ్లకుండా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని అన్నారు.జిల్లాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, ప్రయివేటు ఆసుపత్రులన్నీ 24 గంటలు తెరచి ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు.

## గద్దపాకలో నేడే పౌర హక్కుల దినోత్సవం




శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో నేడే సోమవారము సివిల్ రైట్స్ డే నిర్వహించనున్నట్లు శంకరపట్నం తహసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ పౌర హక్కుల దినోత్సవంకార్యక్రమంలో అంటరానితనం, అస్పృశ్యత, అసమానత అనే అంశాలపై అవగాహన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, గ్రామ ప్రజలు హాజరుకావాలని తెలిపారు.

## ఎం.కె రామదీక్షితులకు జ్యోతిష్య విభూషణ్ అవార్డు



మేడిపల్లి, జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి): సుమన్ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం బిర్లా ప్లాంటోరియంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. బోడుప్పల్ కు చెందిన ఎంకే రామదీక్షకులకు జ్యోతిష్య విభూషణ్ అవార్డును మాజీ శాసనసభ స్పీకర్ ఎమ్మెల్సీ డాక్టర్ సుదర్శనా చారి, మాజీ నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి, మాజీ చీఫ్ సెక్యూరిటీ(ప్రధాన మంత్రుల) ఆఫీసర్ శిఖామణిల చేతుల మీదుగా రామదీక్షితులకు జ్యోతిష్య విభూషణ్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతిష్య విభూషణ్ అవార్డు అందుకున్న రామ దీక్షితులు మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి జ్యోతిష్య విభూషణ్ అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు సుమన్ ఆర్ట్ థియేటర్స్ వారికి అవార్డు అందజేసి నన్ను అభినందించిన మాజీ శాసనసభ స్పీకర్ డాక్టర్ మధుసూదనాచారి, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి, మాజీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శిఖామణిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎన్జీవో శ్రీనివాస్ కు గోల్డ్ మెడల్ అందించిన ఏపీ హైకోర్టు లాయర్..



తల్లాడ, జులై 30 (ప్రజాపాలన న్యూస్):ఆంధ్రప్రదేశ్ ఆదివారం యన్ టి ఆర్ జిల్లా యనమల కుదురు సెంటర్ వెలగపూడి తిరుపతయ్య స్ట్రీట్ ప్రాంతంలో నూతన కార్యలయ ప్రారంభం సందర్భంగా యన్ జీవో శ్రీనివాస్ మహబూబాబాద్ జిల్లా గార్ల బాధిత మహిళ బాడిషా లక్ష్మి కీ చేయుతగా నిలిసి న్యాయ పోరాటం చేస్తున్న నిజమైన సమాజిక కార్యకర్త శ్రీనివాస్ అంటూ ప్రశంసించారు.పత్రికా లేఖరిగా నిజాలు వెలికి తీస్తూ ప్రభుత్వనికి ప్రజలకు వారధిగా నిలిసి సమచారం చెరవేస్తున్న నిజమైనా ఈ ప్రజా సేవకునీపై ఓకే నెలలో 3 దపాలుగా నాన్ బెయిల్ అక్రమ కేసులు నమోదు చేసినందుకు గాను సత్తుపల్లి కోర్టు న్యాయ మూర్తి గౌరవ జెర్జ్ తప్పుడు కేసులుగా గుర్తించి తోచి పుచ్చి సమ్మందిత అధికారిని మందలించిన సంగతి విధితమే. అంటూ కొనియాడిన హై కోర్టు లాయర్ అరుణాచలం.ఇటు వంటి నీతి నిజాయితీ నిబద్ధత కల్గిన సేవకులకూ ఉచిత సేవలు న్యాయ సహాయం సలహాలు చూచనలు చేయూత అందించేందుకు మేమూ సిద్దం అంటూ బుజం తట్టి దైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ బారిస్టర్లు మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ అధినేతలు.ఈ కార్యక్రమంలో బొడ్డపాటి దాసు. బీ,అయ్యప్ప. అరుణా చలం. చిరంజీవి. యమ్, కిరణ్ కుమార్. జీ, శిరీష. యమ్, యశోద. కే, ఎస్తేరు. పామర్తి, కే, నాగ లక్ష్మీ. మంగయ్య. పి ఆర్,తారక, లక్ష్మీ. రవీంద్రా. చక్రవర్తి. ఏ,శేషు. చరితాశ్రీ. మా రత్నమ్మ స్వాచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### తల్లాడ సర్పంచ్ సంధ్యారాణి..



తల్లాడ, జులై 30 (ప్రజా పాలన న్యూస్): ప్రస్తుతం వర్షాకాలం సీజన్ లో వ్యాధులు సోకే అవకాశం ఉన్నందునా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి సూచించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ సీజన్లో వర్షపు నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు వృద్ధి చెంది అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉంటే తక్షణమే డాక్టర్లను సంప్రదించాలన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం బస్టాండ్ లో ఆదివారం ఆగస్టు 20న హైదరాబాదులో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సు గోడ ప్రతిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కనకం కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, ఉద్యమకారులపై పోలీస్ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులే రేపటి నాయకులు



చేవెళ్ల:(ప్రజాపాలన) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు దేశమల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం,ఉద్యమ నేత అద్దంకి దయాకర్,రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సీమ శ్రీనివాస్ విచ్చేసి సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలానికి ఒక నలుగురుగా పుట్టుకొచ్చిన ఉద్యమకారులు రాష్ట్రవ్యాప్తంగా ఏకమై వంటవార్పులు బస్సు రైలు రాస్తారోకోలు నిర్వహించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడుతదా లేదా అనే అనుమానంతో వేలాదిమంది ఆత్మహత్యలు చేసుకుంటే ముగ్గురమ్మలు గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు.దళితున్ని సీఎం చేస్తానని మాట ఇచ్చిన బట్టేబాజ్ కేసీఆర్ ఆ కుర్చీని సొంతం చేసుకున్నాడని మీకు ఆ కుర్చీ మా ద్వారానే వచ్చిందని,ఆ కుర్చీలో కూర్చున్న నిన్ను రెట్టపట్టి గుంజి లంజుకోవడం మాకు రాదనుకున్నావా,లాటి దెబ్బలకు భయపడని మాకు అక్రమ కేసులు మాపైన పెడితే ఇంట్లో పెండ్లం పిల్లలను వదిలి జైలు పాలయ్యారని,ఉద్యమకారులను వెంటాడి కొట్టినోళ్లను కెసిఆర్ పక్కనే పెట్టుకున్నాడని ఉద్యమకారులను పూర్తిగా చిన్న చూపు చూసి గుర్తించడం లేదని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు కోటీ రూపాయలు,ఇంటికో ఉద్యోగం వచ్చేలా మా పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని,తెలంగాణ దోపిడిదారులకు,పెట్టుబడిదారులకు మాత్రమే సొంతమైపోయిందని తెలంగాణ తల్లి రోధిస్తుందని అన్నారు.మేమంతా ఏకమై సీమాంధ్రులను తరిమికొట్టినోల్లం మీరెంత మాకని,రాష్ట్రంలో ఏ పార్టీ అయినా డబ్బు ఉన్నోళ్లకే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఎవరు కూడా ఉద్యమకారులను గుర్తించడం లేదని, ఏమిరా బాలరాజు అన్నట్టుగా ఈ బీఆర్ఎస్ పాలన కొనసాగుతుందని,ఉద్యమకారులు నాయకులైతే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని, ఉద్యమకారులను గుర్తించి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని, లేదంటే ఈ రాబోయే ఆరు నెలల్లో ఉద్యమకారుల ప్రజల చేతిలో ఉన్న ఆయుధంతో మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని సవాల్ విసిరారు.ప్రజా సంఘాల ను ఏర్పాటు చేసి మళ్లీ పోరాటం చేస్తామని సవాల్ విసిరారు.ఆగస్టు 20న హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద ఉద్యమకారుల భారీ బహిరంగ సదస్సు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.... యాలాల మహేశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్,కరికె మల్లేష్ మండల అధ్యక్షులు,బేగరి రాజు రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి, మద్దెల శ్రీను మండల మీడియా కార్యదర్శి,చేవెళ్ల నియోజకవర్గం ఉద్యమకారులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండల్ బోడంపహాడ్ గ్రామం శ్రీ సాయి చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది గ్రామంలోని 300కు పై చిలుకు వ్యక్తులు మహిళలు వృద్ధులు చెకప్ లు చేయించుకుని ఉచిత మందులు తీసుకెళ్లడం జరిగింది ఉచిత వైద్య శిబిరాలను హాస్పిటల్స్ వాళ్లు కండక్ట్ చేయడం జరుగుతుంది కానీ ఈ వైద్య శిబిరానికి విశేషమేమిటంటే బోడంపహాడ్ గ్రామానికి చెందిన డాక్టర్లు ఆర్ఎంపీలు ల్యాబ్ టెక్నీషియన్లు కలిసి చెకప్ లు చేసి ఉచిత మందులను అందజేశారు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించటానికి ప్రైవేట్ హాస్పిటల్స్ కానీ గవర్నమెంట్ హాస్పిటల్స్ గాని కండక్ట్ చేయలేదు గ్రామంలోని శ్రీ సాయి చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు మాత్రమే ఈ వైద్య శిబిరానికైనా ఖర్చులు మొత్తం వారే భరించారు ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మా సొంత ఖర్చులతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువ వస్తుంటాయి కాబట్టి ఈ నెలలో పంటల పెట్టుబడులు పిల్లల చదువుల ఖర్చులు వర్షాకాలం కొత్తనీరు రావడం వలన సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది మా గ్రామాన్ని మేమే రక్షించుకోవాలనే ఉద్దేశంతో ఈ ఆలోచనకు యూత్ సభ్యులంతా చేయి చేయి కలిపి నిర్వహణ బాధ్యతలు తీసుకున్నామని అన్నారు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి సంవత్సరం నిర్వహించేటట్టు కృషి చేస్తామని అన్నారు ఒక ఇల్లుకు ప్రహరీ గోడ ఏ విధంగా అయితే రక్షణ కల్పిస్తుందో అదేవిధంగా శ్రీ సాయి చైతన్య యూత్ సభ్యులమంతా మా గ్రామాన్ని రక్షించుకోవడానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్ డాక్టర్ మహేందర్ యూత్ ప్రెసిడెంట్ ఇనాయత్ ఎంపీటీసీ సరళ రామచంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ కె నర్సింలు రఫిక్ ప్రవీణ్ శ్రీను గౌడ్ రఘునాథ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి టీచర్ శ్రీను నర్సింగరావు కే శీను ఆర్ నరేష్ సి విష్ణు కే మల్లేష్ ఎం నరేష్ దామోదర్ ఆఫీజ్ అజయ్ కుమార్ శ్రీధర్ శేఖర్ నితీష్ ఎస్ ప్రవీణ్ చందు హరీష్ శివ రామకృష్ణ పోలీస్ యాదయ్య సుదర్శన్ శ్రీశైలం వార్డ్ మెంబర్ భీమయ్య శ్రీకాంత్ కోరి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ



బోనకల్ ,జూలై 30 ప్రజా పాలన ప్రతినిధి: ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా క్రై - చైల్డ్ రైట్స్ అండ్ యు వారిచే తయారు చేయబడిన గోడపత్రికను ఆదివారం బోనకల్ ఎస్ఐ సాయికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతుందని, దీనిలో సెక్స్ ట్రాఫికింగ్, అవయవ అక్రమ రవాణా, బలవంతపు లేబర్, బలవంతపు నేర కార్యకలాపాలు గా జరుగుతుందని తెలియజేశారు. వీటిలో ప్రధానంగా పిల్లలు ఎక్కువగా ఇబ్బందికి గురవుతున్నారని, అలాంటి పిల్లలను ఎవరైనా ఎక్కడైనా చూసినా గాని వారికి తెలిసిన గాని పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు కాల్ చేయాలని, దాని ద్వారా అక్రమ రవాణాను నిరోధించి పిల్లల హక్కులకు భంగం కలగకుండా పిల్లలకు మంచి భవిష్యత్తును ఇచ్చిన వారం అవుతాం అని దీనిని ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండలంలో చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో ఎఫర్ట్ సంస్థ చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాలస్వామి నాదం, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్,ఎఫర్ట్ సంస్థ సిబ్బంది అరుణకుమారి, నరసమ్మ, గురవమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయులో చేరిన బిసి హాస్టల్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్



మంచిర్యాల టౌన్, జూలై 30, ప్రజాపాలన: సమస్యల పరిష్కారం కోసం సీ ఐ టీ యు లో చేరిన బిసి హాస్టల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్, సి ఐ టి యు జిల్లా స్థాయి సమావేశం ఆదివారం రోజున సీఐటీయు కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిసి హాస్టల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ బిసి కాలేజీ హాస్టల్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు గత 10 నెలల నుండి సదరు కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని అన్నారు. లేనియెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే. మెహర్ బాబ పి శ్రీవిద్య బిసి అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్సింహాలు జిల్లా కోశాధికారి పద్మ సత్యం జిల్లా ఉపాధ్యక్షులు సభ్యులు వసంత కళ రాజయ్య స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ మంచిర్యాల నియోజకవర్గ సమావేశం విజయవంతం



మంచిర్యాల టౌన్, జూలై 30, ప్రజాపాలన: నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ మంచిర్యాల నియోజకవర్గ సమావేశం ఆదివారం రోజు స్థానిక పట్టణము లోని అపోలో ఓకేషనల్ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ హాజరై మాట్లాడుతూ ఇటీవల జరిగిన డీ ఈ ఓ ల సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన మీడియా సంస్థలను విద్యార్థి సంఘాల ను విద్య సంస్థల లోకి రావద్దని ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ల సమస్యలు బయట పడకుండా వుండేందుకు ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టం అవుతోంది అని అన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేతకాని కులస్తులు విద్య ఉద్యోగ రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నేతకానిల కోసం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ లో నేతకాని భవన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుర్గం గణపతి గోదారి రమేశ్ దుర్గం రాజబాబు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 31, జులై 2023

# వ్యవసాయ రక్షణకై మరో పోరు

స్వాతంత్ర్యం వచ్చేటప్పటికి మన దేశంలో 75 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. నేటికీ 49 శాతం ఈ రంగంపై ఆధారపడుతున్నారు. అయితే నాడు జిడిపిలో 61 శాతం వాటా ఉండగా నేడది 13 శాతానికి పడిపోయింది. జిడిపిలో వ్యవసాయ రంగం వాటా తగ్గిపోయేకొద్దీ రైతుల ఆదాయం తగ్గిపోయి దివాళా తీసే స్థితికి వస్తున్నారు. దీనికి పరిష్కారంగా పాలక వర్గాలు కార్పోరేట్ వ్యవసాయాన్ని చూస్తున్నాయి. మూడు రైతు వ్యతిరేక చట్టాలను చుట్టచుట్టి మోడీ నెత్తిన మొట్టి పార్లమెంటు సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పించిన ఘనత 385 రోజుల రైతుల పోరాటానిది. అయితే అప్పుడు ప్రభుత్వం చేసిన వాగ్ధానాలు నేటికీ అమలుకు నోచుకోలేదు. వాటి అమలుకోసం దేశవ్యాపితంగా రెండవ పోరాటానికి రైతాంగం సన్నద్ధం అవుతోంది. మోడీ 2019 ముందు ఎన్నికల ప్రచార సభలలో కనీస మద్దతు ధరల చట్టం తెచ్చి రైతాంగానికి అండగా ఉంటామన్నారు. సి2o50 శాతం స్వామినాథన్ కమిషన్ విధానాన్ని అమలు పరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. ఆ తరువాత తమ ప్రభుత్వం పారిశ్రామికవేత్తల వైపునని తేల్చి చెప్పారు. ఆచరణలో వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు లాభపడే విధంగా ఎ2o50 శాతం విధానాన్ని అమలు పరుస్తున్నారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉండే ధరల నిర్ణయ కమిటి 17 పంటలకు 5 శాతం నుండి 7 శాతం వరకు మాత్రమే మద్దతు ధరల పెంపును ప్రకటించింది. గత సంవత్సరంతో పోల్చితే అన్ని ఖర్చులూ 20 శాతానికి పైగా పెరిగాయన్నది విస్మరించారు. కేంద్ర బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి గత సంవత్సరం రూ.7500 కోట్లు ఉంటే ఈ సంవత్సరం జీరో పెట్టారు. పరిశోధనలకు పైసా కూడా పెంచలేదు. జీరో టాక్స్‌తో విదేశీ వ్యవసాయ దిగుమతులు కుప్పలుతెప్పలుగా మన దేశానికి రావడం ప్రారంభమైంది. ఈ పరిస్థితులలో పార్లమెంటు రైతుకు భరోసా కల్పిస్తూ కనీస మద్దతు ధరల చట్టం చేసి రైతాంగాన్ని కాపాడాలి. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, డీజిల్ రేట్లు విపరీతంగా పెరిగాయి. వీటికి ఉన్న చట్టాలు చట్టుబండలు అవుతున్నాయి. ప్రధానమంత్రి ఫసల్ బీమా రైతులకు బదులు కార్పోరేట్లకు ధీమాగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దిగుబడి ఆధార పంటలను కొన్ని జిల్లాలకు కొన్ని పంటలనే పేరుతో రిలయన్స్ లాంటి కార్పోరేట్ కంపెనీలకు దారాధత్తం చేసింది. పంటల బీమాలో ఒక సంవత్సరానికి దేశవ్యాపితంగా రూ.40 వేల కోట్లు మిగుల్చుకోగా, రాష్ట్రంలో వాటికి రూ.వందల కోట్లు మిగిలాయి. ఈ ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు అన్ని కష్టాలను అధిగమించి చేతికొచ్చిన పంటలను అమ్ముకొందామంటే ప్రభుత్వ ఏజెన్సీలు సకాలంలో ముందుకు రావడంలేదు. దాంతో బస్తాకు రూ.300 నుండి రూ.500 వరకు తక్కువకే అమ్ముకోవలసి వస్తున్నది. రైతు భరోసా కేంద్రాలు విత్తనం నుండి విక్రయం వరకు రైతుల అన్ని పనులు చూస్తాయనే ప్రభుత్వం మాటలు ఆచరణలో నీటిమూటలుగా మిగిలాయి. అవి మిల్లర్లకు, వ్యాపారస్తులకు ఊడిగం చేసే కేంద్రాలుగా ఉన్నాయి.

కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లులో పథకాలకు కేటాయించిన డబ్బులు ఎటుపోతున్నాయో ఎవరికీ తెలియదు. కొత్త చీడ పీడలను ఎదుర్కోవడానికి మన వ్యవసాయ పరిశోధనా సంస్థ ద్వారా పంటల దిగుబడి, క్వాలిటీ పెరగడానికి అవసరమైన పరిశోధన కూడా సరిపడా జరగలేదు. ఇలా వుండగా సంవత్సరానికి రూ.1 లక్షా 80 వేల కోట్లతో ప్రారంభమైన గ్రామీణ ఉపాధి పథకం...ఈ సంవత్సరం రూ.60 వేల కోట్లకు కుదించబడింది. ఈ సంక్షోభ కాలంలో ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా ఈ మాత్రంగానైనా ఉన్నదంటే పేదలకు ఆ కొంచెం డబ్బు చేరడం వల్లేనని గుర్తించాలి. దానికి బడ్జెట్ పెంచి సమర్ధవంతమైన పద్ధతులలో సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలి. రాష్ట్ర బడ్జెట్‌లో నీటి పారుదలకు రూ.11 వేల కోట్లు కేటాయించింది. కానీ పైసా ఖర్చు పెట్టలేదు. ఫలితంగా గత 10 సంవత్సరాలుగా రూ.100 కోట్ల బడ్జెట్‌లో ఉన్న చిన్న ప్రాజెక్టులు కూడా 1 శాతం పని జరగలేదు. రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, దాని వెనుక ఎన్నో త్యాగాలు చేసిన గిరిజన రైగాంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్రోహం చేశాయి. ఆ కుటుంబాలకు పునరావాసం ప్రప్రథమం అనే మానవతా దృక్పధాన్ని కోల్పోయారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు, పులిచింతల ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతే ఇంతవరకు వాటిని పెట్టిన పాపాన పోలేదు. అంత అసమర్ధంగా ఉంది ఈ ప్రభుత్వ నిర్వాకం. రైతును అన్ని రకాలుగా నాశనం చేసే కార్పోరేట్ విధానాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్నది. కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించడం ద్వారానే ఈ విధానాలను వెనక్కు కొట్టగలం, రైతాంగాన్ని కాపాడుకోగలుగుతాం.

# ప్రపంచ ఆకలి-ఉక్రెయిన్ యుద్ధం!

'నల్ల సముద్రం ఒప్పందాలు ఇంక ఎంత మాత్రం అమలులో వుండవు" అని గత నెల 17న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతినిధి ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన నేపథ్యంలో ఆహార ధాన్యాల సరఫరాపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నివారించేందుకు గతేడాది జులైలో కుదిరిన బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్‌ను నిలుపుచేస్తూ రష్యా నిష్కర్షగా చేసిన ప్రకటన ఇది. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి, టర్కీ అధ్యక్షుడు సమక్షంలో ఇస్తాంబుల్ రష్యా, ఉక్రెయిన్ అధికారులు గతేడాది జులై 22న ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాన్ని 'ఆశా కిరణం'గా గుటెరస్ అభివర్ణించారు. ఇందుకు రెండు కారణాలున్నాయి. మొదటిది, ఇప్పటికే యుద్ధం జరుపుతున్న రెండు పక్షాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం విశేషమైనది. రెండవది, గోధుమలు, బార్లీ, జొన్న, పొద్దు తిరుగుడు విత్తనాలు, పొద్దు తిరుగుడు నూనెలను ప్రధానంగా ఉత్పత్తి చేసేది రష్యా, ఉక్రెయిన్‌లే. పైగా నైట్రోజెన్, ఫాస్పరస్ ఎరువుల ఉత్పత్తి కూడా ఈ రెండు దేశాల నుండి ఎక్కువగా జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు దేశాలు యుద్ధానికి దిగడం వల్ల సరఫరాలకు ఆటంకం కలిగితే ప్రపంచ ఆహార మార్కెట్లపై, ప్రపంచ ప్రజల ఆకలిపై తీవ్ర ప్రభావం వుంటుందని భావించారు.

**ఆకలికి దారి తీస్తున్న ద్రవ్య పెట్టుబడి**

ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు ఆకలితో బాధపడుతున్న నేపథ్యంలో రష్యా 'ఆహారాన్ని ఆయుధంగా మార్చడం' పట్ల తమ దేశం ఆందోళన చెందుతోందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ పేర్కొన్నారు. నిజానికి, ప్రపంచ దేశాల్లో ప్రతి పది మందిలో ఒకరు ఆకలితో బాధపడుతున్నారని, 310 కోట్ల మంది ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం తినలేకపోతున్నారని 'ప్రపంచ దేశాల్లో ఆహార భద్రత, పోషకాహారం పరిస్థితి'పై ఐక్యరాజ్య సమితి నివేదిక (జులై 12, 2023) పేర్కొంది. అయితే ఈ నివేదికలోనే ఒక ఆసక్తికరమైన అంశం వుంది: ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం వల్లనే 2.3 కోట్ల మంది ప్రజలు ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారు. అయితే ఆహార మార్కెట్ల వాణిజ్యీకరణ ప్రభావం, కోవిడ్ మహమ్మారి వంటి క్షుద్బాధకు సంబంధించిన ఇతర సూచీలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువేనని చెప్పాలి.

వాస్తవానికి ఆహార కొరతలు వున్నాయని, అయితే "ప్రస్తుత ఆహార సంక్షోభం, సరఫరా సంక్షోభం కన్నా ధరల సంక్షోభమే తీవ్రమైనదని ఆహార మార్కెట్లలో స్పెక్యులేటివ్ కార్యకలాపాలపై అధ్యయనం చేసిన డాక్టర్ సోఫీ వాన్ హులెన్ గతేడాది చివరిలోనే పేర్కొన్నారు. 'బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్' అమలు ఇలా ముగిసిపోవడం నిజంగా విచారించదగ్గదే. కానీ ప్రపంచ దేశాల్లో ఆకలికి ఇదే ప్రధాన కారణం కాదు. ప్రధాన కారణం ఆహార మార్కెట్లలో స్పెక్యులేటివ్ కార్యకలాపాలే. దీనిని యూరోపియన్ ఆర్థిక, సామాజిక కమిటీ కూడా అంగీకరించింది.



**రష్యా ఈ ఒప్పందాన్ని ఎందుకు నిలిపివేసింది?**

ఈ ఒప్పందాన్ని పర్యవేక్షించేందుకు ఐక్యరాజ్య సమితి ఇస్తాంబుల్‌లో సంయుక్త సమన్వయ కేంద్రాన్ని (జెసిసి)ని ఏర్పాటు చేసింది. ఇందులో రష్యా, టర్కీ, ఉక్రెయిన్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు సభ్యులుగా వున్నారు. క్రిమియా లోని సెవాస్తోపోల్‌లో రష్యాకి చెందిన నల్ల సముద్ర దళంపై ఉక్రెయిన్ దాడి చేయడం (ఈ దాడిలో ఆహార ధాన్యాలు తీసుకెళుతున్న నౌకలు వున్నాయి) వంటి పలు సందర్భాల్లో, షిప్‌మెంట్లపై రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య తలెత్తే ఉద్రిక్తతలను జెసిసి పరిష్కరించాల్సి వచ్చింది. రష్యాపై పశ్చిమ దేశాల ఆంక్షలు కట్టుదిట్టం చేయడంపై ఉద్రిక్తతలు అలాగే కొనసాగుతూ వున్నాయి. ఈ ఆంక్షల కారణంగా రష్యా తన సొంత వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు ఎగుమతి చేయలేకపోతోంది. ఐక్యరాజ్య సమితితో చర్చల సందర్భంగా రష్యా తన సొంత వ్యవసాయ వ్యవస్థకు సంబంధించి మూడు అవసరాలను పేర్కొంది. మొదటిది, రష్యా వ్యవసాయానికి ప్రధానంగా ఉపయోగపడే ప్రధాన రుణ, వాణిజ్య బ్యాంక్ అయిన రష్యన్ అగ్రికల్చర్ బ్యాంక్‌ను స్విఫ్ట్ వ్యవస్థకు తిరిగి అనుసంధానించాల్సిందిగా రష్యన్ ప్రభుత్వం కోరింది. గతేడాది జూన్‌లో యూరోపియన్ యూనియన్ ఆరవ ఆంక్షల ప్యాకేజీ ద్వారా స్విఫ్ట్ వ్యవస్థతో బ్యాంక్ బంధం తెగిపోయింది. రష్యన్ వ్యవసాయ బ్యాంక్‌కు సాధారణ లైసెన్స్‌ను యూరోపియన్ యూనియన్ జారీ చేసే అవకాశం వుందని, అలాగే 'బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్'లో భాగంగా ఎగుమతిదారులు చెల్లించినంత కాలమూ అమెరికా డాలర్లలో లావాదేవీలు నిర్వహించేందుకు జెపి మోర్గాన్‌ను ఉపయోగించుకునే అవకాశం బ్యాంక్‌కు వుందని టర్కిష్ బ్యాంకర్ తెలిపారు. రెండవది, గ్రెయిన్ ఇనీషియేటివ్ గురించి మొదటగా చర్చలు జరిగినపుడు, రష్యా నుండి అమ్మోనియా ఎరువుల ఎగుమతి ఒడెసా ఓడరేవు ద్వారానే జరగాలని, అలాగే లాత్వియా, నెదర్లాండ్స్‌లోని సరఫరాల నుండే జరగాలని మాస్కో కోరింది. ప్రపంచంలోని అతి పొడవైన అమ్మోనియా పైప్‌లైన్ టోగ్లియాట్టి-ఒడెసా పైప్ లైన్‌ను తిరిగి తెరవాలన్నదే చర్చల్లో ప్రధాన అంశంగా వుంది. ప్రపంచ మార్కెట్‌లో రష్యన్ అమ్మోనియా అమ్మకాలకు వీలు కల్పించే ఒప్పందంపై గతేడాది జులైలో ఐక్యరాజ్య సమితి, రష్యాలు సంతకాలు చేశాయి. "ఇప్పటికే పశ్చిమ ఆఫ్రికాలో, ఇతర చోట్ల వ్యవసాయాన్ని ప్రభావితం చేసిన తీవ్రమైన ఎరువుల మార్కెట్ సంక్షోభాన్ని సడలించేందుకు సాధ్యమైనవన్నీ మేం చేస్తున్నాం." అంటూ ప్రకటించడానికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ భద్రతా మండలికి వెళ్ళారు. "ఎరువుల మార్కెట్ సుస్థిరంగా లేనట్లైతే, వచ్చే ఏడాది ఆహార సరఫరా సంక్షోభం తలెత్తే అవకాశం వుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రపంచ దేశాలకు ఆహారం లేకుండా పోవచ్చు" అన్నారాయన. ఈ ఏడాది జూన్ 8న, ఖర్కీవ్‌లోని టోగ్లియాట్టి-ఒడెసా పైప్‌లైన్‌లో కొంత భాగాన్ని ఉక్రెయిన్ బలగాలు పేల్చివేశాయి. దీంతో ఈ వివాదంపై ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నల్ల సముద్రం ఓడరేవులు కాకుండా, రష్యాకు తన అమ్మోనియా ఆధారిత ఎరువులు ఎగుమతి చేయడానికి సురక్షితమైన మార్గం ఇంకోటి లేదు.

మూడవది, యంత్రాలు, విడి భాగాలు దిగుమతి చేసుకునే సామర్థ్యం లేకపోవడం, ఇతర అనేక విదేశీ ఓడరేవుల్లో ప్రవేశించలేకపోవడంతో రష్యా వ్యవసాయ రంగం అనేక సవాళ్ళను ఎదుర్కొంటోంది. వ్యవసాయ రంగానికి సంబంధించి పశ్చిమ దేశాల ఆంక్షల్లో కొన్ని సడలింపులు వున్నప్పటికీ, సంస్థలపై, వ్యక్తులపై ఆంక్షలు రష్యన్ వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేశాయి. పశ్చిమ దేశాల ఆంక్షలను ఎదుర్కొనడానికి రష్యా, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. కొన్ని వస్తువుల ఎగుమతులపై నిషేధం, లైసెన్సింగ్ అవసరాలు పెరగడం (సమ్మిళిత ఎరువులతో సహా, యుద్ధానికి ముందు పేర్కొన్న అవసరాలతో పాటు), ఎగుమతి పన్నులు పెంచడం ఈ ఆంక్షల్లో వున్నాయి. ఇతర దేశాలకు తిరిగి ఎగుమతి చేసే భారత్ వంటి దేశాలకు వ్యూహాత్మక ప్రత్యక్ష అమ్మకాలతో పాటు రష్యా ఈ చర్యలు తీసుకుంది.

జులై చివరిలో, సెయింట్ పీటర్స్ బర్గ్‌లో రెండో రష్యా-ఆఫ్రికా ఆర్థిక, మానవతా వేదిక సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో ఈ అంశాలన్నీ ప్రధానంగా చర్చకు వస్తాయి. సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాతో సమావేశమైన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఆఫ్రికా ఖండానికి ఆహార పదార్థాలు, ఎరువులు ఎగుమతి చేయడంలో రష్యా ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేశారు. బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్ గురించి మాట్లాడుతూ, "ఆఫ్రికా ఖండంతో సహా అవసరమున్న దేశాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. కానీ అది అమలు కావడం లేదు." అన్నారు. ఒక్క మాసం లోగా తిరిగి ఈ ఒప్పందం అమలయ్యే అవకాశాలు వున్నాయి. గతంలో నిలుపు చేయబడిన సమయాల్లో ఎప్పుడూ కూడా నాలుగు వారాలను మించలేదు. కానీ ఈసారి, తన సొంత వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు పశ్చిమ దేశాలు, రష్యాకు ఎలాంటి ఉపశమనం ఇస్తాయో ఇంకా స్పష్టం కాలేదు.ప్రపంచం నలుమూలలా ఆకలి సమస్యతో పోరాడుతున్న లక్షలాదిమంది ప్రజలను కచ్చితంగా ఈ ఒప్పందం అమలు నిలుపుదల దెబ్బతీస్తుంది. అయితే ఇప్పటికే ఆహార మార్కెట్లలో స్పెక్యులేటివ్ కార్యకలాపాల కారణంగా ఆకలితో అలమటిస్తున్న కోట్లాదిమందిపై మాత్రం ఈ పరిణామాల ప్రభావం ప్రత్యక్షంగా వుండబోదు.

# ఈశాన్యంలో దేశద్రోహం



ఓ పక్క
దేశ విజ్ఞానం
భూఉపరి తలం దాటి,
విను వీధుల్లోంచి దూసుకుంటూ
జాబిల్లికి చేరిపోతోంది!
మరోవైపు అజ్ఞానం
తల నుండి మోకాలికి
అక్కడ నుంచి అరికాలికి జారి,
వనితల్ని వివస్త్రలు చేసి,
వీధుల్లో ఊరేగిస్తూ పైశాచికమవుతోంది!
చంద్రయాన్ విజయానికి
ఉప్పొంగిపోవాలా?
మానవత్వాలు మసకబారుతున్న
ఈశాన్య ఊచకోతలకు
కుంగిపోవాలా?
వాళ్ల వైరుధ్యం
మతమో? తెగో? కావచ్చు!
అలాని, ఏకంగా
తలలే తెగాలా?!
ఎవరి పట్టు కోసమో?
ఆకుపచ్చని నేలపై
నెత్తుటి మరకలు చిందాలా?!
అమాయక గిరిజనం
బలిదానాలు కావాలా?
అడవి బిడ్డల్లో
అలజడులు రేపి
మానభంగాలు చేసేసి
ఊపిర్లు తీసేశాక కూడా
వాళ్లని మనుషులనుకుంటే పొరబాటే!
పరవశించే ప్రకృతిని
పొరుగు దేశాలు
పర్యాటక ప్రగతిగా మార్చుకుంటుంటే !
మణిపూర్‌లో మంటలు సృష్టించి
రాజకీయ లాభాలకు
యోచించే ఈ కుహనా వ్యూహకర్తలు
నిస్సందేహంగా దేశద్రోహులే !

**- చిలుకూరి శ్రీనివాసరావు**

# ప్రైవేట్ గురువుల శ్రమ దోపిడీ ఆర్థిక దోపిడి ఇంకెన్నాళ్ళు?



ప్రైవేట్ గురువుల పరిస్థితి దినదిన గండం గా మారింది. యాజమాన్యాలు అందిన. కాడికి దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను పిండుకుంటూ ప్రైవేట్ టీచర్లకు అన్యాయం చేస్తున్నారు. ఆర్థిక.శ్రమ దోపిడికి యదేచ్ఛగా పాల్పడుతున్నాయి. సకాలంలో జీతాలు చెల్లించకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు శ్రమ దోపిడీకి పాల్పడుతుంది. పేరెంట్స్ జేబులు పిండి 12 నెలల ఫీజు వసూలు చేసి టీచర్లకు మాత్రం పది నెలల జీతాలను మాత్రమే ఇస్తున్నాయి. ఇది అన్యాయం. దోపిడీ కాదా?? తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రైవేటు గురువులు దోపిడి అంతా ఇంతా కాదు .ప్రైవేట్ యాజమాన్యాలు తమ ఆస్తులను పెంచుకుంటూ ప్రైవేటు గురువులు మాత్రం దోపిడికిచేస్తున్నారు. భద్రత లేని ఉద్యోగంతో దినదిన భయంగా గురువులు జీవితాన్ని వెళ్లడిస్తున్నారు. వేతనాలు సరిగ్గా ఇవ్వకుండా అడ్డమైన శ్రమ దోపిడీకి ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ యజమాన్యాలు గురువులను ఎంతో మానసిక వేదనకు గురి చేస్తున్నారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభమై నెల గడిచిన ఇంకా జూన్ వేతనం ఇవ్వలేదు. గురువుల నెల 5వ తేదీన వేతనాలు బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించండి. గురువులకు మీ ద్వారా రావలసిన న్యాయమైన హక్కులను వారికీ కల్పించండి ఆ తర్వాత ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. పూటకో మాటలు చెప్పి పేరెంట్స్ దగ్గర ఫీజు వసూలు చేసినట్లు కాదు. ఇప్పటికే బుక్స్ పేరుతో, అడ్మిషన్స్ పేరుతో పేరెంట్స్ ని ఆర్థికంగా బాగానే దోపిడీ చేశారు. కానీ ప్రైవేట్ గురువులకు వేతనాలు ఇవ్వడానికియాజమాన్యానికి మనసు రాదు. ఈ విషయాలన్నీ ఇటు పేరెంట్స్ కావొచ్చు గురువులు కావొచ్చు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే జిల్లాలో ఎన్నో కొత్త విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయ్ రాత్రికి రాత్రి క్యాంపస్ మార్చడం పర్మిషన్ లేకుండా విద్యాసంస్థలు నడపడం తక్కువ జీతం ఇచ్చి అన్ ట్రైనీడ్ వారిని తీసుకోవడం, అర్ధంతరంగా గురువులను మధ్యలోనే తొలగించడం లాంటి ఎన్నో అక్రమాలు చేస్తున్నారు. యాజమాన్యాలు డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తాం అని చెప్పే కళ్ళబొల్లి మాటలు గారడీ మాటలు మాట్లాడేముందు గురువులకు రావాల్సిన సమ్మర్ సాలరీ, పిల్లల దగ్గర 12నెలలు పూర్తి ఫీజు వసూలు చేసి గురువులకు మాత్రం 10నెలల వేతనమే అన్యాయం కాదా??. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు కార్పొరేట్ విద్యా సంస్థలు వ్యాపారం గా మార్చి. ప్రైవేట్ ఉపాధ్యాయులను నిలువు దోపిడి. పాల్పడి తమ అక్రమ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. సరైన గదులుగానీ.అర్హులైన ఉపాధ్యాయులు మౌలిక సదుపాయాలు కానీ లేకుండానే విద్యాశాఖ అధికారులకు లక్షల్లో లంచాలు పుచ్చు కొనిఅక్రమంగా ప్రైవేట్ విద్యా సంస్థలు తమ పర్మిషన్లు పొందుతున్నాయి. సర్కారు విద్యాసంస్థల్ని జిల్లాల విద్యాశాఖ అధికారులే నిర్వీర్యం చేస్తూ అడ్డగోలుగా ప్రైవేట్ విద్యా సంస్థలకు అడిగిందే తడవుగా పరిమిషన్ ఇస్తున్నారు .తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ ఈ అడ్డుకట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అలాగే ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రతినెల ఐదో తేదీలోగా వేతనాలు చూడాలి అలాగే ప్రతి సంవత్సరం ప్రైవేట్ విద్యా సంస్థల గురువులకు వేతనాలను కూడా పెంచాలి ప్రావిడెంట్ ఫండ్ కూడా పునరుద్ధరించాలి విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ సంస్థలపై తరచూదాడులునిర్వహించాలి. ప్రభుత్వ నిబంధనలు కష్టంగా కచ్చితంగా అమలు చేసేటట్టుగా చూడాలి.

**రావుల రాజేశం లెక్చరర్.**
**కరీంనగర్ 7780185674**

## ఈనెల 1 నుండి 10 వరకు హాస్టల్ సమస్యలపై సర్వేలు

### కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్




అసిఫాబాద్ జిల్లా జూలై 30 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఈనెల1 నుండి 10వ తేదీ వరకు కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాస్టల్ సమస్యలపై సర్వేలు నిర్వహించనున్నట్లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో దుర్గం దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త హాస్టల్ లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్త సర్వేలు నిర్వహిస్తామని, ఇందులో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న హాస్టళ్ళ సమస్యలపై కూడా సర్వేలు నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

## జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ నారాయణరెడ్డి 92వ జయంతి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 29) : జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణరెడ్డి 92 వ జయంతిని ఆకాశం సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో సినారె, ఆకాశం సభ్యులు ప్రముఖ కవి స్వర్గీయ వనపర్తి తిరుపతి, ద్వితీయ జయంతి ల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవులు వినారే, తిరుపతి ల సాహితి సేవలను కొనియాడారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆకాశం గౌరవ అధ్యక్షుడు గుర్రాల వెంకటేశ్వర్లు, సలహాదారులు మడుగుల సత్యనారాయణ మూర్తి, ధర్మపురి వెంకటేశ్వర్లు (టీచర్) వ్యవస్థాపకులు నల్గొండ రమేష్, అధ్యక్షులు ధర్పాలి చిలుకూరి రాధాకృష్ణ చారి, ఇందారపు మధుకర్ శర్మ, శ్రీరామ్ సత్యనారాయణ, కిల్లి వెంకట్రావు, రాజన్న దేవరాజు, రేవతిల కవితలు తమ్ముడు నమస్తే పలువురిని ఆకట్టుకున్నాయి.


## లయన్స్ క్లబ్ డైరెక్టర్ బాబురావు జన్మదిన వేడుకలు

### లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో అన్నదానం



ఆసిఫాబాద్ జిల్లా జూలై 30 (ప్రజాపాలన, ప్రతినిధి) : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో రోగులకు హాంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో ఉన్న రోగులకు, వారి సహాయకుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉబేద్ బిన్ యాయ, కార్యదర్శి పుల్లూరి శంకర్, డైరెక్టర్లు, నాంపల్లి శంకర్, వెంకట రమణారెడ్డి, కోట వెంకన్న, పిఆర్ఓ ధర్మపురి వెంకటేశ్వర్లు (టీచర్) తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా కేశవపట్నం రోడ్డు



శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం మెయిన్ రోడ్డు నుంచి ఎస్సీ బీసీ కాలనీ మీదుగా గ్రామంలోనికి వెళ్లే దారి కొద్ది రోజులుగా కురిసిన వర్షానికి రోడ్డంతా చిత్తడిగా మారి చిన్నపాటి నీటి కాలువను తలపిస్తుంది. ఒకప్పుడు గ్రామంలోకి వెళ్లడానికి ఎక్కువగా ఉపయోగించిన ఈ దారిని పాలకవర్గం పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారి బాటసారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లే కల్వల ప్రాజెక్టు గండి: గడ్డం నాగరాజు



శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలోని కల్వల మినీ ప్రాజెక్ట్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద తాకిడితో మత్తడి కొట్టుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న మానకొండూరు నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ గడ్డం నాగరాజు ఆదివారం ఈ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా నాగరాజు మట్లాడుతూ,మత్తడి బలహీనమైందని, మరమ్మత్తు చేయవలసిన అవసరం ఉందని రెండేండ్ల నుండీ స్థానిక ప్రజలు,మత్స్యకారులు, రైతులు స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కి పలుమార్లు విజ్ఞప్తి చేసిన కూడా పట్టించుకోక నిర్లక్ష్యం వహించడడం వల్ల భారీ నష్టం చవి చూడవలసి వచ్చిందని విచారం వ్యక్తం చేసి, తక్షణమే నష్టపోయిన రైతులని, మత్స్యకారులని వేంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకొని మత్తడిని పునర్నిర్మాణం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో బీజేపీ శంకరపట్నం మండల నాయకులు దాసరపు నరేందర్, పెసరి అర్జున్, మందాటి జగ్గారెడ్డి, పల్లె శివారెడ్డి, మడ్డి సాయితేజ, గ్రామస్తులు, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఏసిపిడి శ్రీనివాస్ జీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆరె కుల సంఘం నాయకులు



సైదాపూర్ ప్రజా పాలన జూలై 30: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన ఆరెకుల సంఘం నాయకులు ఎసిబి డి శ్రీనివాస్ జి ని హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. గతంలో సిఐగా జమ్మికుంట తో పాటు హుస్నాబాద్ ఎలుకతుర్తిలో సీఐగా పనిచేసి ప్రజల మన్నలను పొంది పోలీస్ ఆఫీసర్గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాస్ జి ని ఏసీపి గా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంతో సిఐ గా ఉన్న శ్రీనివాస్ జి ని ఏసీపీగా పదోన్నతి రావడం ఏసీపి నుండి ఏసీపీడీగా పదోన్నతి పొందడంతో ఆరె కుల సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు ఆరె కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్నె మోహన్ రావు. ఆరెకుల సంఘం ఉపాధ్యక్షులు వరికల శ్రీనివాస్. ఆరెపల్లె డీలర్ ధూమాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## డొంకరోడ్డు మరమ్మతుకు నడుం బిగించిన రైతులు



బోనకల్, జూలై 30 ప్రజా పాలన ప్రతినిధి: గత నాలుగైదు రోజులుగా అకాల వర్షాలతో పెద్దవాగు పొంగి పెద్దబీరవల్లి గ్రామ పరిధిలోని వాగు అవతలికి వెళ్ళు డొంక రోడ్డు కోతకు గురైంది. సుమారు 100 ఎకరాల రైతులు వ్యవసాయ పనులు కొనసాగించలేక ఇబ్బంది పడడంతో ఆదివారం పది మంది రైతులు ముందుకు వచ్చి ఒక ట్రాక్టర్ ట్రక్కు తాటి మొద్దులు,ఒక టిప్పు రాయి వేసి వరద కోతకు గురైన పెద్ద లోయలను పూడ్చి వేయడం జరిగింది. ఈ పనుల్లో వల్లాపురం రైతులు సైతం వచ్చి పాల్గొన్నారు. ఈ పనుల్లో రైతులు భూసి వెంకటనారాయణ,దేగల శ్రీను,వేలాద్రి గండమాల రామారావు,యంద్రాతి నరసింహారావు, గండమాల రమేశ్,రాయల తిరుపతిరావు, మోదుగు బాబు,బోల్లేపోగు నాగేశ్వరరావు,ఈసన్నపల్లి నరసింహారావు, వల్లాపురం రైతులు వేమూరి పుల్లారావు, మన్నెం కృషయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కోతకు గురైన రోడ్డు.. ఇబ్బంది పడుతున్న ప్రజలు



శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మెట్ పల్లి నుండి గుడటిపల్లే వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వాగు పొంగి పొరలి వరద ఉధృతికి రెండు చోట్ల కోతకు గురైంది. మెట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వాగు అవతల ఉన్న ప్రజలు గ్రామంలోకి రావడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామస్తులు మండల కేంద్రంలో చేరుకోవడానికి ఈ రోడ్డు ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే ఈ రోడ్డు కోతకి గురి కావడం వల్ల రాక పోకలు నిలిచిపోయాయి. కేశవపట్నం వెళ్లడానికి దగ్గర దారి ఇదే, ఈ రోడ్డు కోతకి గురి కావడంతో ప్రజలు ఆముదాలపల్లి మీదుగా మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల అదనపు ప్రయాణం చేయవలసి వస్తుంది. అనునిత్యం వాగు అవతల పొలాల వద్దకు వెళ్లే రైతులు కూడా ఆముదాలపల్లి మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. రైతులు వ్యవసాయ పనిముట్లు, ఎరువు బస్తాలు తీసుకెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చొరవ చూపి రోడ్డు మరమ్మతు నిర్వహించాలని మెట్టుపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డుపైనే వంటావార్పుతో నిరసన తెలిపిన గ్రామపంచాయతీ కార్మికులు



శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: రాష్ట్రవ్యాప్తంగా కొద్దిరోజులుగా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల పారిశుధ్య కార్మిక మహిళలు శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డుపైనే వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి శాంతియుత నిరసనను తెలియజేశారు. తమ న్యాయమైన డిమాండ్ లని ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

## ప్రత్యేక గ్రామ ఏర్పాటుకై తీర్మానం చేసిన సర్పంచి సుశీల తిరుపతి గౌడలకు అభినందనలు



సైదాపూర్ ప్రజాపాలన జూలై 30: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామపంచాయతీ పరిధిలోని గేర్రపల్లెను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు తీర్మానం చేసి పంపిన గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ పైడిపల్లి సుశీల తిరుపతి గౌడ్ లకు గేర్ర పల్లె గ్రామస్తులు ప్రజలు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో వెన్నం పెల్లి సింగిల్ విండో డైరెక్టర్ కౌడగాని మోహన్ రావు బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు యనమల రమేష్ నాయకులు మోకిడి తిరుపతి దోకిడి తిరుపతి ఈ సందర్భంగా వారు గ్రామ సర్పంచి సుశీల తిరుపతి గౌడును ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు ప్రత్యేక గ్రామపంచాయతీకి తీర్మానం ఇచ్చినందుకు సర్పంచి సుశీలకు అభినందనలు తెలిపినారు

## జనసేన పార్టీ సైదాపూర్ మండల నూతన కమిటీ నియామకం



సైదాపూర్ ప్రజా పాలన జూలై 30: హుస్నాబాద్ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలంలో నూతన కమిటీని ఆదివారం నియోజకవర్గ ఇంచార్జ తగరపు శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన రాజకీయ విప్లవానికి జనసేన బీజం వేసిందన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పొడిశెట్టి విజయ్, వైస్ ప్రెసిడెంట్ రుద్రారపు అరుణ్, జనరల్ సెక్రెటరీ మద్ది స్వామి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గాదపాక ప్రశాంత్, బత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ ఎంఎల్ (రెడ్ స్టార్) కార్యదర్శి తిరుపతి



ఆసిఫాబాద్ జిల్లా జులై 30 (ప్రజాపాలన,ప్రతినిధి) : ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న అవుట్సోర్సింగ్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ లలో సరైన సిబ్బందిని నియమించకపోవడంతో హాస్పిటల్ కు వచ్చిన రోగులకు సరైన వైద్యం అందడం లేదన్నారు. జిల్లాలో విచ్చల విడిగా ఏజెన్సీలను పెట్టి, వారికి అర్హత ఉన్నా, లేకున్నా, కాంట్రాక్టర్లు అప్పగించి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్య అధికారులు, డాక్టర్లు, నర్సులు చేయాల్సిన పనిని ఔట్సోర్సింగ్ సిబ్బందితో పని చేయిస్తున్నారని అన్నారు. అక్కడే పని చేస్తున్న ఓ వార్డ్ బాయ్ అనారోగ్యంతో వచ్చిన పేషెంట్ కు వైద్యం చేయడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. మండల కేంద్రంలోని పెద్ద ఆస్పత్రి లో డాక్టరు, నర్సులు, పూర్తిస్థాయిలో పనిచేయని పరిస్థితి కనిపిస్తుందన్నారు. డీఎంహెచ్వో లేదా సూపరిండెంట్ పర్యవేక్షణ లేకపోవడంతో వైద్యులు ఆడిందే ఆటగా ఉంది అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్,స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వర్షాకాలం సందర్భంగా ప్రజలు అనేక వ్యాధులతో, అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. గ్రామాలలో విజన్ వ్యాధులు ఎక్కువ ప్రబలుతున్నాయని, మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు

### పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో త్వరలో...

# రాజకీయ పార్టీ ఆవిర్భావం

### అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అధికారంలోకి రాగానే బీసీ ముఖ్యమంత్రి, ఉచిత విద్య, వైద్యం...

### సంక్షేమ పథకాలకు ఈ రాష్ట్రం కోసం దేశం కోసం పాటుపడిన బహుజన నాయకుల పేర్లు...

### ప్రజలారా మద్దతు ఇవ్వండి... బీసీ అభ్యర్థిని సీఎం చేద్దాం..

### పార్స్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం...

### పూలే అంబేడ్కర్ రాజాధికార సమితి రాష్ట్రస్థాయి సమావేశంలో నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...











విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పాటైన పూలే అంబేడ్కర్ రాజాధికార సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం గవర్నర్ పేటలోని స్నేహ గ్రూప్ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్, స్నేహ సంస్థల అధిపతి డాక్టర్ కే శివ భాగ్య రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కేశవ రావు, తట్టి అర్జున్ రావు,నమ్మి అప్పారావు లతో పాటు పలువురు పార్స్ ముఖ్య నాయకులు పెద్దఎత్తున హాజరై ప్రభుత్వ పనితీరుపై, వివిధ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు అందుతున్న విధానంపై కూలంకశ చర్చ చేశారు. ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వాలు మనువాద ఆలోచనలతో అట్టడుగు వర్గాల వారిని హింసించండవే కాక ప్రతిపక్షాలలో ఉన్న నాయకులు కూడా దానిని ఖండించకపోవడం దురదృష్టకరమని ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో బిజెపి పరిపాలన కొనసాగుతుంది అని రానున్న కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో బీసీల పరిపాలన వస్తుంది అని తద్వారా బహుజనులు ఎలాంటి వివక్ష లేకుండా ఉండవచ్చు అని అన్నారు. ఈ రాష్ట్రంలో పాలక ,ప్రతిపక్ష, ప్రతిపక్షానికి వత్తాసు పలుకుతున్న ఇతర పార్టీల అధ్యక్షులు బిజెపి విధానాలను ఖండించకపోగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలకు భారతీయ జనతా పార్టీ విధానాలను ఖండించకపోవడం బాధాకరమని ఈ విధంగా ఆంధ్ర రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ దేశం లోనే కాక రాష్ట్రంలో కూడా నికృష్ట



పాలన కొనసాగించడానికి దుష్ట సహకారం అందిస్తుందని విచ్చేసిన బహుజన మేధావులు విమర్శించారు. ఇలాంటి దుష్టశక్తుల చేతులలో నుండి ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలి అంటే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రానున్న కాలంలో ఏర్పడబోయే కొత్త రాజకీయ పార్టీ ద్వారా బీసీ ముఖ్యమంత్రి ని గెలిపించుకొని తద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండవచ్చు అని అన్నారు. అంతేకాక బీసీ ముఖ్యమంత్రిని గెలిపించుకున్న తరువాత ఈ రాష్ట్రంలో ప్రజలు ఎవరు ఎంతో వారికి అంతే వంథాలో విద్యా ఉద్యోగాలు వ్యాపారాలు మొదలైన వాటిలో వారి వాటా వారికి కేటాయించడం జరుగుతుందని ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివ భాగ్య రావు అన్నారు. ఈ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల కుటుంబాలు ఉన్నాయని ప్రతి కుటుంబానికి ప్రస్తుతం ఉన్న వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అన్ని అందించవచ్చని,వాలంటరీ విధానంలో పని చేస్తున్న వారికి ఇప్పుడున్న జీతభత్యాలతో పోల్చుకుంటే రెండు మూడు రెట్లు అధికంగా జీతం ఇవ్వవచ్చు అని అన్నారు. అదేవిధంగా పథకాలకు సంబంధించి సొంత డబ్బులు ఇస్తున్నట్లు వారి పేర్ల మీద సంక్షేమ పథకాలు అందిస్తున్నారని,పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి సంక్షేమ పథకాలకు ఈ రాష్ట్రం కోసం దేశం కోసం పాటుపడిన బహుజన నాయకుల పేర్లు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే సంక్షేమ పథకాలే కాక ఉత్పత్తి రంగాలను కూడా అభివృద్ధి చేయాలి అని అన్నారు. అంతేకాక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత విద్య, వైద్యం ,ఒక్కొక్క పార్లమెంటు పరిధిలో ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, వ్యవసాయ అభివృద్ధి, చిన్నతరహా మధ్య తరహా పరిశ్రమలు లాంటి వాటిపై పూర్తి దృష్టి పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా ఆలోచన విధానం ఉంటుంది అన్నారు. అంతేకాక ఇప్పటివరకు జరుగుతున్న కొన్ని అవినీతి లాంటి వ్యవస్థలను పూర్తిగా నిర్మూలించాలి అంటే ప్రత్యేక విధివిధానాలు రూపొందిస్తామని రాష్ట్రాన్ని కరప్షన్ ఫ్రీ స్టేట్ గా తయారు చేస్తామని అన్నారు. రాజధాని విషయంలో ఉ



న్న వాళ్లకు నివృత్తి చేస్తూ ఏర్పడిన తరువాత రాష్ట్రాన్ని మూడు రాష్ట్రాలుగా విభజించడం జరుగుతుంది అని తద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధిలో పోటీ పడతాయి అని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల విషయంలో నిధులు ప్రక్కదారి పట్టకుండా వారి అభివృద్ధికి ఉపయోగిస్తామని, రాష్ట్రంలో ఉన్న 56 కార్పొరేషన్లు మరియు ఎస్టీ కార్పొరేషన్ ఈ కార్పొరేషన్లకు సంబంధించి 100% నిధులు అభివృద్ధికి వాడడం జరుగుతుంది అన్నారు. ఈ రాష్ట్రంలో అప్పుల బాధలో కూరుకు పోతున్న బహుజనులను విముక్తి చేయడానికి ఒక కో-ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడానికి లక్షల మందిని ఒకచోట ప్రోగు చేసి ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయపరమైన అవసరాల నిమిత్తం ఫ్రీ లీగల్ సర్వీసులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడబోయే కొత్త రాజకీయ పార్టీ బహుజన ప్రభుత్వం ముఖ్యమంత్రి వచ్చిన నాటినుండి ఐదు సంవత్సరాల లోపు గుడిసెల లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, రాజకీయం అంటే సేవ చేయడం మాత్రమే అని వ్యాపారం గా చూడరాదు అని నీ సందర్భంగా నేషనల్ కన్వీనర్ విచ్చేసిన ప్రతి ఒక్కరికి తెలియజేశారు. పార్స్ సభ్యులకు డ్రెస్ కోడ్ విధానం ఉంటుందని దానిపై అభిప్రాయాలు సేకరించడం జరిగింది. చివరగా ఆంధ్ర రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేయడాని కంటే ముందు రాజధానిలో సొంత ఆఫీసు ఏర్పాటు చేయడం జరుగుతుంది అనిఅన్నారు. అనంతరం మాస్టర్ కి టీవీ కి సంబంధించి పదివేల రూపాయల షేర్స్ ను అగ్నికుల క్షత్రియ నాయకులు నాగిడి సాంబశివరావు చైర్మన్ కటికల శివ భాగ్యరావు చేతుల మీదగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్స్ నమ్మి అప్పారావు, డాక్టర్ పరమశివన్, మనోరంజన్,ప్రసాద్ రావు, ఏ బలరాం, పిచ్చయ్య,భోగరాజు,డాక్టర్ నాగేశ్వర రావు,డాక్టర్ కటికల రవి కుమార్,జి మనోరంజన్ గుంటూరు నుండి పార్స్ నాయకులు బాలు, డాక్టర్ విజయకుమార్, ఏ పున్నారావు, డాక్టర్ కాగిత వరప్రసాద్, పి చంద్రయ్య, హైకోర్టు న్యాయవాది మహేశ్వరి, మాస్టర్ కీ, స్నేహ ఏపి మీడియా ఇన్చార్జి జి శ్రీనివాసరావు తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పార్స్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.








## చలనం లేని రోడ్లు భవనాలు శాఖ

**జె.కొత్తూరు రాజపూడి మధ్యలో రోడ్డుకు అడ్డంగా మర్రి చెట్టు**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట నుంచి గోకవరం వెళ్లే దారిలో జె. కొత్తూరు రాజపూడి మధ్యలో రోడ్డుకు అడ్డంగా మర్రిచెట్టు పడి మూడు రోజులు కావస్తున్న ఆఫీస్ కె పరిమితమైన రోడ్లు భవనాల శాఖ అధికారుల తీరుపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో రోడ్ పై ఉన్న చెట్టు కనిపించకపోవడంతో పలువురు వాహన దారులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాద సంఘటన వాహనదారుల ఇబ్బందులను చూసిన జె.కొత్తూరు కనకదుర్గమ్మ ఆలయ పంతులుగారు గుడి దగ్గర ఉన్న మైనింగ్ చెక్ పోస్ట్ వారి నుంచి ఒక స్టాప్ బోర్డ్ తీసుకుని రాత్రి 8 గంటల సమయంలో ఆటోలో తీసుకువెళ్లి పడిపోయిన చెట్టు వద్ద ఏర్పాటు చేశారు. పంతులుగారు మానవతా హృదయానికి పలువురు వాహనదారులు అభినందనలు తెలుపుతున్నారు. చెట్టు పడిపోయి మూడు రోజులు కావస్తున్నా కనీసం చలనం లేకుండా ఉన్న రోడ్లు భవనాల శాఖ అధికారుల తీరును ఏమనాలో మరీ!

## 'యువగళం' పాదయాత్రకు తరలిన నాయకులు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి. ):టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించిన సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ నుంచి డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అద్దంకి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కొద్దిసేపు లోకేశ్ వెంట నడిచారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు లోకేశ్ చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్,మైనార్టీ నాయకులు మీరవాలి,మహిళ నాయకులు దాసరి ఉదయ్ శ్రీ,కనుమూరి లక్ష్మీ పాదయాత్రలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూలై 30: అర్హత కలిగిన ప్రతి



ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఆదివారం ఉదయం భీమిలి నియోజక వర్గంలో కొమ్మాది 6వ వార్డు వసంత విహార్ అపార్ట్మెంట్ మరియు 4వ వార్డు రిక్షా కాలనీ లో గల ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఓ డోరు టు డోరు సర్వే పై స్థానికంగా అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా పాత వారి వివరాలు, కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటు అనేది భారత రాజ్యంగం మనకు కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ భాద్యతగా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో మార్పులు చేర్పులు చేయుట, కొత్త ఓటర్లను నమోదు చేయుట తదితర విషయాలపై బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకొని ఆ పోలింగ్ బూత్ పరిదిలో ఉన్న కాలేజీ లో ఓటు హక్కు లేని వారు తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఒకే వ్యక్తి కి రెండు డోరు నెంబర్లలలో పేరు నమోదు కాకుండా చూసూకోవాలని, కుటుంబంలో వ్యక్తులు వేరు వేరు పోలింగ్ బూత్ లో నమోదు అయి ఉంటే కుటుంబ సభ్యలందరూ ఒకే పోలింగ్ బూత్ లో నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చినగదిలి మండలం తహసిల్దార్ రమనయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,సూపర్ వైజర్ యోగిత కళ్యాణి, బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 300 మంది యువతీ యువకులు బీజేపీలో చేరిక...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అన్ని డివిజన్ లలో నుండి యువత ముందుకు వచ్చి బీజేపీ లో చేరడం హర్షణీయం అన్నారు హైదరాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు. యూసుఫ్ గూడ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన సమక్షంలో 300 మందికి పైగా యువతీ యువకులను ఆయన బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధాన మంత్రి గా చూడాలని యువత బలంగా కోరుకుంటున్నట్లు, రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. స్థానిక ఎం ఎల్ ఎ కూడా సమస్యలను పట్టించుకోవట్లేదని,పోలీస్ వ్యవస్థ ను పెట్టుకొని దుర్మార్గమైన పాలన నడిపిస్తున్నారని,అన్ని డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీ అతలాకుతలం అయ్యాయని, జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ చేరికలు అందుకు సాక్ష్యంగా నిలుస్తాయని అన్నారు. బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు పద్మ వీరపనేని మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు మెచ్చి అన్ని డివిజన్ లలోని యువతీ యువకులు పార్టీ లో చేరారని,గత తొమ్మిది సంవత్సరాలనుండి బి ఆర్ ఎస్ పరిపాలనలో జూబ్లీహిల్స్ సమస్యలు ఎక్కడికక్కడ గాలికి వదిలేశారని,పేదల గోడు పట్టించుకునే నాధుడు లేడని, పెన్షన్ లు రాకపోయిన, వరదలతో రోడ్లు అధ్వాన్నంగా ఉన్న ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం వల్ల ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. చిన్న చిన్న సమస్యలు తీర్చడంలో సైతం ప్రభుత్వం విఫలమైందన్నారు. డబులు బెడ్ రూమ్, డంప్ యార్డ్ వంటి అనేక సమస్యలపై పోరాడ గలిగే శక్తి ఒక్క బీజేపీ కి మాత్రమే ఉందని, జి హెచ్ ఎం సి ఎన్నికల మాదిరిగానే రానున్న ఎన్నికలలో బీజేపీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని అందుకు తార్కాణమే ఈ చేరికలు అన్నారు. ఈ సందర్భంగా పాటి వెంకటేశ్వరరావు,త్రిమూర్తులు,సయ్యద్ ఫైజల్, బుజ్జిబాబు,సురేష్, శ్రీనివాస్ రాజ్,మహేష్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువతీ యువకులు బీజేపీ లో చేరారు.

## వర్షంతో ఇల్లు కూలిన మహిళలకు ఆర్థిక సహాయం



చేవెళ్ల: (ప్రజాపాలన): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో మొన్నటి వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా నిరుపేద మహిళ జేజ వినోద ఇల్లు కూలిపోవడం జరిగింది. ఈ సంఘటనను గుర్తించిన గ్రామ సర్పంచ్ మల్లిపెద్ది వెంకటేశం గుప్తా ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి కలిసి 50వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో...వార్డ్ మెంబర్ లు ఏర్పుల అంజయ్య. కుమార్. రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ కు వాటర్ ఫ్రిజ్ బహుకరించిన బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గంలోని కుషాయిగూడ మార్కెట్ కు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల సౌకర్యార్థం చల్లని నీటితో ఫ్రిజ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ కు ఎంతో మంది ప్రజలు వస్తారని వారికి తాగడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేసిన బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సార అనిల్, జంపాల్ రెడ్డి, మార్కెట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన మున్సిపాలిటీలో ఆరోగ్యవంతమైన మున్సిపాలిటీగా మలుచుకుందాం



మధిర రూరల్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మన మున్సిపాలిటీలో ఆరోగ్యవంతమైన మున్సిపాలిటీగా మలుచుకుందాం మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మునిసిపల్ శాఖా మాత్యులు శ్రీ కేటీఆర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ టి.హరీష్ రావు సూచన మేరకు ప్రతి ఆదివారం ఉదయము 10 గంటల పది నిమిషాలకు మీకోసం కార్యక్రమంలో ఈరోజు మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ ఇంట్లో మీ పట్టణంలో వ్యాధుల నివారణ కొరకుడెంగ్యూ, చికెన్ గున్యా, కలరా లాంటి వ్యాధులకు కారణం అవుతున్న దోమల నివారణకు మరియు అవి వృద్ధి చెందకుండా ఉండడానికి ప్రతి ఆదివారం 10 గంటలకు పదినిమిషాల పాటు విధిగా మన ఇంట్లో మరియు మన ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలిచి ఉన్న నీరు ఖాళీ చేయాలని మునిసిపల్ శాఖామాత్యులు శ్రీ కేటీఆర్ పిలుపునిచ్చారుకావున ప్రతి పౌరుడు ప్రతి ఆదివారం ఉదయము10 గంటలకు పదినిమిషాల పాటు విధిగా మీ ఇంట్లో మరియు ఇంటి పరిసరాలలో నిలిచి ఉన్న నీటిని తొలగించి వ్యాధులు వ్యాపించకుండా చూడాలి. ఎయిర్ కూలర్ లో ఉన్న నిలువ నీటిని తొలగించి ఫ్రెష్ నీటిని పోసుకోవాలిరిఫ్రిజిరేటర్ యొక్క డ్రాప్ పాన్ తీసి అందులో లో ఉన్న నీటిని కాళీ చేయాలిఇంటి ముందు కానీ వెనుక గాని పగిలిన కుండలు, డబ్బాలు, డ్రమ్ములు మొదలగు వాటిలో నీరు నిలిచి ఉంటే తొలగించాలి. పరిసరాల్లో ని పిచ్చిమొక్కలను, గుబురుగా పెరిగిన ఇంటి ఆవరణ లోని మొక్కలను కత్తిరించాలి. ఇంటికి సంబంధించిన ఓవర్ హెడ్ ట్యాంకులు ఖాళీ చేసి శుభ్రం చేసుకోవాలి. రేపటినుండే ఈ ఉద్యమాన్ని ప్రారంభిద్దాం...ప్రతి ఆదివారం నిలువ నీటిని తొలగిద్దాంవ్యాధులకు కారణం అయ్యే దోమలను పారదోలుదాము..మన మున్సిపాలిటీ లో ఆరోగ్యవంతమైన పట్టణముగా మలుచుకుందాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీ సీనియర్ కార్యకర్త గద్దల యాకూబ్ కు 22000 ఆర్థిక చేయూత



మధిర జులై 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు ఎస్సీ కాలనీలో సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త,మాజీ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గద్దల. యాకూబ్అ నారోగ్యంతో బాధపడు తుండటంతో సిపిఎం పార్టీసీని యర్నాయకులు,లికౌన్సిలర్ కట్టా గాంధీ ఆ పార్టీ సానుభూతిపరుల నుంచి సేకరించిన 17000 మరియుటిఆర్ఎస్ పార్టీ నాయకులు కరివేద సుధాకర్రావు5000రు ,మొత్తం22000 ను ఆదివారం తన నివాసంలోయాకోబుకు అందజేశారు. ఈ సందర్భంగా కట్టా గాంధీ మాట్లాడుతూ గద్దల యాకూబ్ అప్పట్లో పార్టీ కోసం, హమాలీ వర్కర్ యూనియన్ కోసం , క్రమశిక్షణతో, అహర్నిశలుశ్రమించాడని కొనియాడారు. లిసిపిఎం పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు ఆపద సమయంలో వెన్నంటూ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సుందరయ్య, పెద్దబ్బాయి, సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ ల్ కృష్ణవేణి, నోముల మల్లాచారి, ఆవుల శ్రీనివాసరావు, గద్దల స్వామి, రామస్వామి, సంపసాల కోటేశ్వరరావు, ఆవుల గోపి, రామకృష్ణ,కిరణ్, హమాలి వర్కర్లు నామాల శ్రీను, జయ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మనబడి లో వేల కోట్లలో అవినీతి

**వాస్తవాలు బైటికి రాకుండా జాగ్రత్త పడుతున్నా కేసిఆర్ ప్రభుత్వం అందుకే విద్యార్థి సంఘాలను , మీడియాను విద్యాసంస్థల్లోనికి రానివ్వద్దని కట్టడి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్మాన్ షేక్**



మంచిర్యాల బ్యూరో, జూలై 30 , ప్రజాపాలన.:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమంలో వేల కోట్ల అవినీతి జరిగిందని, వాస్తవాలు బైటికి రాకుండా కేసిఆర్ ప్రభుత్వం జాగ్రత్త పడుతుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్మాన్ షేక్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన విద్యార్థి సంఘాలు, మీడియా సంస్థలను విద్యాసంస్థ ల్లోనికి రానివ్వద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి డిఇఓలకు ఆదేశం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థి సంఘాలు, మీడియా సంస్థలు వారు బయటకు తీస్తున్నారని భావించి ప్రభుత్వ అర్ధం లేని నిషేధాన్ని ఆంక్షలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంస్థలో సమస్యలు పరిష్కరించకుండా , పాఠశాల వసతి గృహాలు, నూతన భవనాలు నిర్మించకుండా , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీ చేయకుండా మన ఊరు మనబడి కార్యక్రమం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిధుల దోపిడీ కి తెగబడుతుందని విమర్శించారు. దోపిడీ నుంచి విముక్తి కోసం ఆంధ్ర పాలకుల పై పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే బిఆర్ ఎస్ పాలనలో హక్కులపై మాట్లాడకుండా బానిస బతుకులు వచ్చాయని ఆయన అన్నారు. తక్షణమే విద్యార్థి సంఘాల, మీడియా సంస్థలపై నిషేధ నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు, మీడియా సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలోఎల్ఈడీ లైట్లు పంపిణీ



బోనకల్, జులై30 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం ఏ గ్రామానికి చెందిన భాగం రాకేష్ (ఎన్నారై)భాగం సేవా ఫౌండేషన్ ద్వారా గోవిందపురం ఎల్ ముస్లిం సోదరులకు పీర్ల సావిడిలో , మసీదులో సుమారు రూ. 15 వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి లైట్లు శనివారం అందజేశారు. ఎల్ఈడీ లైట్ల ను రాకేష్ తండ్రి భాగం రాధాకృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. దీంతోపాటు గోవిందపురం గ్రామంలో మసీదుకు అవసరమైన సిమెంట్ కట్టలు కూడా అందజేశారు. ఎల్ఇడి లైట్లను రంజాన్, షేక్ సైదులు, షేక్ జానిమియా తదితరులకు అందజేశారు. ఈ సందర్భంగా భాగం సేవా ఫౌండేషన్ చేసిన సహాయానికి గోవిందపురం ఎల్ గ్రామస్తులు, ముస్లిం సోదరులు భాగం రాకేష్ కి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, షేక్ ఫకీర్ సాహెబ్, శ్రీనివాసరావు, వడ్డీ బోయిన ఉపేందర్, పొట్ట పెంజర గోపి, కావూరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## బడుల బాగుకు.. రూ.7 వేల కోట్లు




రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి గత ఏడాదితో పోలిస్తే, ముఖ్యంగా మన ఊరు-మన బడి కార్యక్రమానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. రూ.7,289 కోట్లు కేటాయించింది. ఈసారి రూ.2,477 కోట్ల మేర కేటాయింపులు పెరిగాయి. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న మహిళా యూనివర్సిటీకి, అటవీ విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించింది. గత ఏడాది విద్యారంగం కేటాయింపులు రూ.13,608 కోట్లు ఉంటే.. ఈసారి ఈ పద్దు రూ.16,085 కోట్లకు చేరింది. ఉన్నత విద్యకు గత ఏడాది రూ.1,873 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ.2,357.72 కోట్లు కేటాయించారు. పాఠశాల విద్యకు గత ఏడాది రూ.11,735 కోట్లు ఉంటే, ఈసారి ఇది13,725.97 కోట్లకు పెరిగింది. మొత్తం మీద రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగం వాటా గత ఏడాది 6.1 శాతంగా ఉంటే, ఈసారి 6.2 శాతంగా ఉన్నట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. ఐతే నిధులు పెరిగినప్పటికీ విద్యావ్యవస్థ లో మార్పులు జరుగలేదని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. కేటాయించిన నిధులు ఖర్చు చేయడంలో భారీగా అవినీతి జరిగిందని వారు ఆరోపిస్తున్నారు.

## నల్లవాగు ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన ఖేడ్ ఎంఎల్ఏ భూపాల్ రెడ్డి



హైదరాబాద్ 30 జులై ప్రజాపాలన: నల్లవాగు ప్రాజెక్టు నీటిని ఆదివారం నాడు అధికారుల సమక్షంలో నారాయణ్ ఖేడ్ ఎంఎల్ఎ భూపాల్ రెడ్డి విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండలం సుల్తానాబాద్ లో గల నాల్లవాగు మధ్య తరహా ప్రాజెక్ట్ గరిష్ట పరిమితి 1493 అడుగులు. గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పూర్తి నీటి మట్టంతో నిండు కుండలా తలపిస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద దాదాపు 6000 ఎకరాల ఆయకట్టు కు నీరు అందిస్తుంది. ఎంఎల్ఎ భూపాల్ రెడ్డి ఆదేశాలమేరకు అధికారులు ప్రాజెక్ట్ నుండి పంట పొలాలకు నీరందించే కాలువలను మరమ్మత్తు చేయించారు. ఆదివారం నాడు స్థానిక ఎంఎల్ఎ మహారెడ్డి భూపాల్ రెడ్డి గంగమ్మ తల్లికి పూజా చేసి తెప్పను ప్రాజెక్టు నీటిలో వదిలి తదుపరి ప్రాజెక్ట్ తూమును ఎత్తి పొలాలకు నీటిని వదిలారు. ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు రైతన్నలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మేడిపల్లి, జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి):సీఎం కేసీఆర్, మంత్రి




కేటీఆర్ ల పై శనివారం ఉప్పల్లో మతి స్థిమితం లేకుండా నోటిని అదుపులో పెట్టుకోకుండా పిచ్చి కూతలు కూసిన ఎంపీ రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఆదివారం నాడు ఉప్పల్ రింగ్ రోడ్లో హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించి,దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగామాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అకాల వర్షాలు పడ్డాయి అనేక ఆస్తి ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. ఇంత పెద్ద వరదలు వస్తే రేవంత్ రెడ్డి ,అయన కార్యకర్తలు ,అనుచరులు ఎక్కడ సహాయాలు అందించారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వరదలో బురద రాజకీయాలు చేస్తున్నారని ,దగుర్బాజి రాజకీయాలను రేవంత్ రెడ్డి తెరతీశారని ,నాలుగున్నర యేండ్లు కుంభకర్ణుడినలా మొద్దు నిద్రపోయి మొదటి సారిగా నిద్రా లేచి ప్రశ్నించటం విడ్డురంగా వుంది, ని ప్రశ్నలు రాబొయే ఎన్నికల కోసం మాత్రమే ప్రశ్నిస్తున్నారని ప్రజలందరికీ అర్ధమవుతుంది, రాబొయే ఎన్నికల్లో ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బన్నాల గీతా ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ గంధం జొత్స్నా నాగేశ్వరావు,గొల్లూరి అంజన్న, బీఆర్ఎస్ మేకల హనుమంత్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపు సదానందం, కొండల్ రెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# "గేమ్ చేంజర్" నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ రాబోతోందా?



గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ హీరోయిన్ గా మావెరిక్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రమే "గేమ్ చేంజర్". మరి ఈ చిత్రం దశల వారీగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుండగా ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు బ్రేక్ లో ఉంది. ఇక ఈ మాసివ్ ప్రాజెక్ట్ పై లేటెస్ట్ గా ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. దీనితో అయితే రేపు జూలై 31 హీరోయిన్ కియారా అద్వానీ బర్త్ డే కానుకగా ఓ స్పెషల్ పోస్టర్ ని రిలీజ్ చేసే ఛాన్స్ ఉన్నట్టుగా తెలుస్తుంది. మరి దీనిపై క్లారిటీ రేపటికి తెలిసిపోతుంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా నిర్మాత దిల్ రాజు తమ బ్యానర్ లో 50వ చిత్రంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఫ్యాన్స్ ఈ చిత్రం రిలీజ్ డేట్ కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.


# పెళ్లి కూతుళ్లుగా మారిన హీరోయిన్లు






వధువుగా అలంకరణ.. పెళ్లి రోజు ఆమె జీవితంలో అత్యంత అరుదైన క్షణం. వధువు వేషధారణలో సంపూర్ణంగా ఉత్తమంగా కనిపించడం ఒక ప్రతిష్టాత్మకమైన క్షణం. అమెజాన్ ఒరిజినల్ సిరీస్ -మేడ్ ఇన్ హెవెన్- ఆమె(స్త్రీ) జీవితంలోని ప్రత్యేక సందర్భాన్ని తెరపరిచే ఒక వేదిక. మోస్ట్ అవైటెడ్ సీజన్ 2 ట్రైలర్ లాంచ్‌కు ముందు సిరీస్‌లోని వధువులు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ప్రేక్షకుల నిరీక్షణలో ఉద్విగ్నతను పెంచారు. అందమైన వధువుల వీక్షణ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అంతా. మృణాల్ ఠాకూర్, రాధికా ఆప్టే, షిబానీ దండేకర్, సారా జేన్-డయాస్, నైనా సరీన్, ఎల్నాజ్ నోరౌజీ, కల్లిరోయ్ ట్జియాఫెటా, జైన్ మేరీ ఖాన్, షీనా ఖలీద్ వంటి అందమైన వధువుల ప్రత్యేక చిత్రాలతో ఫ్రైవ్ వీడియో వీక్షకులను ఆటపట్టిస్తూ టీజర్ ని విడుదల చేసింది. ఈ సీజన్‌లో వధువులుగా నటించిన నటీనటుల కథ ఎలా సాగుతుంది? అనే ఊహాగానాలతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. మేడ్ ఇన్ హెవెన్ సీజన్ 2ని ఎక్సెల్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ - టైగర్ బేబీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించాయి. నిత్యా మెహ్రా, అలంకృత శ్రీవాస్తవ, నీరజ్ ఘైవాన్‌లతో కలిసి రీమా కగ్టి - జోయా అక్తర్‌లు రూపొందించారు. ఈ జోడీ స్వయంగా దర్శకత్వం వహించారు. శోభితా ధూళిపాళ , అర్జున్ మాథుర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ ధారావాహికలో జిమ్ సర్భ్, కల్కి కోచ్లిన్, శశాంక్ అరోరా, శివాని రఘువంశీ, విజయ్ రాజ్, మోనా సింగ్, ఇష్వాక్ సింగ్, త్రినేత్ర హల్దార్ తదితరులతో పాటు కొత్త తరం తారలు నటించారు. 7-ఎపిసోడ్ ల సిరీస్ భారతదేశంలోని ఫ్రైవ్ వీడియో లో ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు భూభాగాల్లో ఆగస్టు 10 నుండి ప్రత్యేకంగా ప్రీమియర్ అవుతుంది.

# "బ్రో"..వారి ముగ్గురి తర్వాత మరొకరి వర్క్ కి స్పెషల్ అప్లాజ్.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ ల కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ చిత్రం "బ్రో". దర్శకుడు సముద్రఖని తెరకెక్కించిన ఈ చిత్రం అయితే డే 1 డీసెంట్ గా స్టార్ట్ అయ్యినప్పటికీ డే 2 కూడా సూపర్ హోల్డ్ ని కనబరిచినట్టుగా తెలుస్తుంది. అలాగే యూఎస్ లో కూడా 1 మిలియన్ క్లబ్ లో చేరి స్ట్రాంగ్ హోల్డ్ అయితే ఈ చిత్రం అందుకుంది. అయితే ఈ చిత్ర సక్సెస్ ఫార్ములాలో సినిమాకి వర్క్ చేసిన దర్శకుడు సముద్రఖని అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ మాటలు, అలాగే థమన్ లు ఇచ్చిన సంగీతం ఓ రేంజ్ లో సినిమాని నిలబెట్టాయి. అయితే సినిమాలో వీరి అందరి హైలైట్ వర్క్స్ తో పాటుగా మరొకరికి డెఫినెట్ గా స్పెషల్ అప్లాజ్ అందించాలి. మరి వారు ఎవరో కాదు సినిమాలో పవన్ మరియు సాయి ధరమ్ తేజ్ లను సూపర్ స్టైలిష్ గా చూపించిన ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీతూ లుల్లా అని చెప్పాలి. మెయిన్ గా పవన్ కి అయితే సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచే ఎప్పుడో పవన్ వదిలేసిన సూపర్ స్టయిల్ వర్క్స్ అన్నీ మళ్ళీ చూసినట్టు అయ్యింది. ఇక సినిమాలో అయితే పవన్ ఫ్యాన్స్ కి ట్రీట్ అని చెప్పాలి. వీటితో డెఫినెట్ గా ఆమెకి కూడా మంచి క్రెడిట్ దక్కుతుంది అని చెప్పాలి. మరి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహించిన ఈ చిత్రం ఇప్పుడు థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది.

# జీవితంలో అతిపెద్ద తప్పు చేశానన్న రజనీకాంత్



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన -జైలర్- ఆగస్టులో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆడియో లాంచ్ వేడుకలో రజనీ వ్యాఖ్యానిస్తూ.. తన మద్యపాన వ్యసనం పర్యవసానాల గురించి బయటపెట్టారు. మద్య వ్యసనాన్ని తన జీవితంలో అతి పెద్ద తప్పు అని పేర్కొన్న ఆయన ఆల్కహాల్ జోలికి వెళ్లవద్దని బాధ్యతాయుతంగా ఉంటూ అందులో ఆనందం వెతుక్కోవాలని తన అభిమానులను కోరారు. నా జీవితంలో మద్యం లేకపోతే, నేను సమాజానికి సేవ చేసేవాడిని. మద్యపానం జీవితంలో అతిపెద్ద తప్పు! అని రజనీ పేర్కొన్నాడు. మద్యం సేవించకపోతే నేను జీవితంలో చాలా మెరుగ్గా రాణించి ఈ రోజు కంటే పెద్ద స్టార్‌గా ఎదిగి ఉండేవాడినని కూడా అన్నారు. రజనీకాంత్ తన 2018 చిత్రం కాలా లో మద్య వ్యసనం సమస్యను ప్రస్తావించారు. ఈ చిత్రంలో రజనీ పాత్ర తాగిన తర్వాత అతని అజాగ్రత్త కారణంగా భార్యను కోల్పోతాడు. అప్పటి వరకు ఆల్కహాల్ సిగరెట్లను స్టైల్ స్టేట్‌మెంట్‌లుగా ఉపయోగించిన రజనీ వాటిని చెడుగా చిత్రీకరించడం అదే మొదటిసారి. కాలాతోనే ఇది సాధ్యమైంది. %శూశ్రీంశీ =ఖుం% - స్వర్గంలో ఈవెంట్.. పెళ్లి కూతుళ్లుగా మారిన హీరోయిన్లు జైలర్ ఆడియో లాంచ్‌లో బీస్ట్ (విజయ్ మూవీ-నెల్సన్ దర్శకుడు) పేలవమైన సమీక్షలకు వ్యతిరేకంగా జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్‌ను సమర్థించారు. రివ్యూలు పేలవంగా ఉన్నప్పటికీ బీస్ట్ హిట్ అయిందని, డిస్ట్రిబ్యూటర్లకు ఈ సినిమా వల్ల ఎలాంటి నష్టం జరగలేదని రజనీకాంత్ పేర్కొన్నారు. జైలర్ రజనీకాంత్ 169వ చిత్రం. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో జాకీ ష్రాఫ్, రమ్యకృష్ణ, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, వసంత్ రవి, తమన్నా ముఖ్య పాత్రల్లో నటించారు. ఆగస్ట్ 10న థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. పేరు ముందు సూపర్ స్టార్ ఎందుకు? జైలర్ ఆడియో వేడుకలో రజనీకాంత్ తన బిరుదుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. తన పేరుకు ముందు సూపర్‌స్టార్ అనే ట్యాగ్ ఉండడం తనకు ఇష్టం లేదని అన్నారు. సూపర్‌స్టార్ ను తొలగించాలని చాలామంది నిర్మాతలను కోరానని అది ఎప్పుడూ సమస్యేనని రజనీ అన్నారు. తాజాగా హుకుం పాటను రిలీజ్ చేసినప్పుడు అందులో తన పేరుకు ముందు ఉన్న సూపర్ స్టార్ ని తొలగించాలని కోరినట్టు తెలిపారు.

# విక్రమ్ రేంజ్ లో లియో ఉంటుందా..?



కమల్ హాసన్ విక్రం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన లోకేష్ కనగరాజ్ ఒక్కసారిగా సౌత్ స్టార్ డైరెక్టర్ గా తన టాలెంట్ చూపించాడు. ఖైదీ, మాస్టర్ సినిమాలతో తన డైరెక్షన్ టాలెంట్ చూపించిన లోకేష్ విక్రం తో నెక్స్ట్ లెవెల్ కి వెళ్లాడు. ఇక ఆ డైరెక్టర్ నెక్స్ట్ విజయ్ తో లియో సినిమా చేస్తున్నాడు. విజయ్ హీరోగా వస్తున్న లియో సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని తెలుస్తుంది. ఇప్పటికే ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. లియో సినిమా లోకేష్ విక్రం స్టైల్ లో ఉంటుందా లేదా అని ఆడియన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే విజయ్ తో లోకేష్ తీసిన మాస్టర్ తమిళ్ లో సూపర్ హిట్ అయినా తెలుగులో యావరేజ్ గానే నిలిచింది. కానీ విక్రం మాత్రం తెలుగులో కూడా సెన్సేషనల్ హిట్ అందుకుంది. అయితే ప్రస్తుతం లియో చేస్తున్న లోకేష్ విక్రం లా హిట్ కొడతాడా మాస్టర్ తరహాలో పాస్ మార్కులు సంపాదిస్తాడా అన్నది తెలియాల్సి ఉంది. విక్రమ్ సినిమాతో లోకేష్ డైరెక్షన్ పవర్ సౌత్ ఆడియన్స్ అందరికి బాగా ఎక్కేసింది. ఆ సినిమా డైరెక్టర్ గా సినీ లవర్స్ అందరినీ ఆకట్టుకున్నాడు లోకేష్. అలాంటి వారందరు లియో మీద భారీ అంచనాలు ఏర్పరచుకున్నారు. లియో ఆ కాలిక్యులేషన్స్ కి ఏమాత్రం తగ్గినా ఫ్యాన్స్ నిరాశ పడతారు. లోకేష్ కనగరాజ్ విజయ్ ఇద్దరు కలిసి వెండితెర మీద మ్యాజిక్ క్రియేట్ చేయాలని చూస్తున్నారు. అది ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి. విజయ్ సినిమాలు తెలుగులో మంచి మార్కెట్ సంపాదిన్నాయి. లియోకి కచ్చితంగా తెలుగులో కూడా బిజినెస్ బాగానే జరిగేలా ఉంది. లియో వర్క్ అవుట్ అయితే మాత్రం లోకేష్ కి ఇక తిరుగు ఉండదు. కానీ విక్రం రేంజ్ కి ఏమాత్రం తగ్గినా సరే సినిమాను ఆడియన్స్ ఒప్పుకునే ఛాన్స్ లేదు. అందుకే లోకేష్ మీద చాలా పెద్ద బాధ్యత ఉందని చెప్పొచ్చు. విజయ్ ఫ్యాన్స్ కూడా లియో మీద భారీ అంచనాలు ఏర్పరచుకున్నారు. బ్లడీ స్వీట్ అంటూ ఫస్ట్ లుక్ టీజరే హంగామా చేయగా ఈ సినిమాతో మరోసారి అనిరుడ్ తన మ్యూజిక్ విజృంభణ చూపించనున్నాడు. లోకేష్ టేకింగ్ అనిరుడ్ మ్యూజిక్ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లేలా ఉంటాయని చెప్పొచ్చు. లోకేష్ లియో సినిమాను లలిత్ కుమార్ నిర్మిస్తున్నారు. సినిమాతో విజయ్ భారీ టార్గెట్ ను ఫిక్స్ చేసుకున్నారని తెలుస్తుంది.

# అప్పుడు హీరో హీరోయిన్లుగా నటించి, ఇప్పుడు బ్రదర్ అండ్ సిస్టర్ గా..!



నటీనటులు తమ కెరీర్‌లో అనేక రకాల పాత్రలను పోషిస్తారు మరియు అనేక ఆశ్చర్యకరమైన విషయాలు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉంటాయి. ఒక చిత్రంలో ప్రధాన జంట కొన్నిసార్లు అన్నదమ్ములుగా కూడా నటించవచ్చు. ఇది కొత్తేమీ కాదు, ఎన్టీఆర్ - ఏఎన్ఆర్ కాలం నుంచి ఇదే జరుగుతోంది. ఇప్పుడు కూడా అదే రిపీట్ అయింది. సుశాంత్ మరియు స్టార్ నటి తమన్నా భాటియా ప్రధాన జంటగా నటించిన చిత్రం కాళిదాసు, ఇది సుశాంత్ తొలి ప్రాజెక్ట్. ఈ చిత్రం 2008లో విడుదలైంది మరియు వారి కెమిస్ట్రీకి ప్రశంసలు లభించాయి. 15 ఏళ్ల తర్వాత తమన్నా, సుశాంత్‌లు మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ చిత్రంలో బ్రదర్ అండ్ సిస్టర్ గా నటించారు. భోళా శంకర్ ప్రమోషన్స్ సందర్భంగా చిత్రబృందం ఈ విషయాన్ని వెల్లడించింది. భోళా శంకర్ దర్శకుడు మెహర్ రమేష్ మాట్లాడుతూ, ఈ నటీనటులు నటించిన సన్నివేశాలు చాలా బాగా వచ్చాయని, మరియు అవి ప్రేక్షకులను నవ్వులతో అలరిస్తాయి అని అన్నారు.


Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989